News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :301 | ఖమ్మం | ఆదివారం, డిసెంబర్ 15, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ



- రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క
- దీనిలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలకు వెళ్లిన భట్టి
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను ప్రారంభించిన డిప్యూటీ సీఎం

నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాలుగా మెస్, 16 సంవత్సరాలుగా కాస్మోటిక్స్ ఛార్జీలలో పెరుగుదల

వివరాలు 2లో..




# సర్కారు బడులపై విశ్వాసం పెంచుతం

## గత ప్రభుత్వ హయాంలో గురుకులాలపై నమ్మకం పోయింది

- విద్యా ప్రమాణాలు మెరుగు పరుస్తం
- బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి
- ప్రతి ఏటా వచ్చే సమస్యలకు శాశ్వత పరిష్కారం
- గ్రీన్ చానల్ ద్వారా ప్రతి నెలా 10వ తేదీ లోపు నిధులు
- చదువుకు పెట్టేది ఖర్చు కాదు భవిష్యత్ పెట్టుబడి
- ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు
- మంత్రులు, ఆఫీసర్లు హాస్టళ్లను సందర్శిస్తరు
- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు
- చిలుకూరు గురుకులంలో సీఎం రేవంత్ రెడ్డి

| తరగతులు | డైట్ చార్జీ | | కాస్మోటిక్ చార్జి | |
|---|---|---|---|---|
| | గతంలో | ఇప్పుడు | గతంలో | ఇప్పుడు |
| 3 నుంచి 7 | 950 | 1330 | 55 | 175 |
| 8నుంచి10 | 1100 | 1540 | 75 | 275 |
| ఇంటర్ నుంచి పీజీ | 1500 | 2100 | | |



వివరాలు 2లో..

## రెండు వారాలు.. మూడు అల్పపీడనాలు

- బంగాళాఖాతంలో వెనువెంటనే ఏర్పడుతున్న వైనం
- ఏపీ, తమిళనాడులో విస్తారంగా వర్షాలు



ఉపరితల ఉష్ణోగ్రతలు, ఇతర వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో బంగాళాఖాతంలో వెనువెంటనే అల్పపీడనాలు ఏర్పడుతున్నాయి. ఈ నెల 7న ఒకటి ఏర్పడగా..

వివరాలు 2లో..

## ఫొటోలకు పోజులు కాదు..పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి

- బీఆర్ఎస్ గురుకుల బాటతో సర్కారులో చలనం
- మాజీ మంత్రి కేటీఆర్‌ట్వీట్



బీఆర్ఎస్ గురుకు ల బాటతో కాంగ్రెస్ సర్కారులో ఎట్టకేలకు చలనం వచ్చిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చి సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు,

వివరాలు 2లో..

## గ్రూప్-2పై అనుమానాలొద్దు.. తొందరగానే ఫలితాలు విడుదల చేస్తాం




- నేడు, రేపు గ్రూప్-2 పరీక్షలు
- ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్న టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం
- పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని వెల్లడి
- అభ్యర్థులు ఎలాంటి అనుమానాలు, అపోహలు పెట్టుకోకుండా ఎగ్జామ్స్ రాయాలన్న ఛైర్మన్

వివరాలు 2లో..

## రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది

- రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకే కాంగ్రెస్ ప్రయత్నించిందని విమర్శ
- మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్న ప్రధాని
- ఈ దేశాన్ని ఒక కుటుంబం 55 ఏళ్లు పాలించిందన్న మోదీ
- ఆ కుటుంబం రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు ప్రయత్నించిందని విమర్శ



మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. భిన్నత్వంలో ఏకత్వం అనే భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా లోక్ సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ ఎన్నో విధాలుగా ప్రయత్నించిందని విమర్శించారు. రాజ్యాంక శక్తి, ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నాయన్నారు.

వివరాలు 2లో..

## పదవులొచ్చాయని ప్రజల్ని నిర్లక్ష్యం చేస్తే కుదరదు

- ఎమ్మెల్యే అయిపోయాం కదా.. నాకేంటి అనుకోవద్దు
- సామాన్యుల కష్టాలు విని, వారిని అక్కున చేర్చుకోవాలి
- పార్టీ నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్బోధ

వివరాలు 2లో..



## నేను ఎక్కడికీ పారిపోలేదు.. ఇంట్లోనే ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నా




మంచు ఫ్యామిలీలో గొడవలు అటు సినీ ఇండస్ట్రీలో, ఇటు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ లు

వివరాలు 2లో..

## ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిందేమీ లేదు

- ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని గప్పాలు కొడుతున్నారని విమర్శ
- 14వ తేదీ వచ్చినా జీతాలు రాలేదన్న హరీశ్ రావు
- ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చేస్తోన్న ప్రచారం ఆపాలన్న హరీశ్ రావు



ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిందేమీ లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. 14 రోజులు గడిచినా ఇంకా జీతాలు రాలేదని మండిపడ్డారు. ఒకటో తేదీ నాడే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు గప్పాలు కొట్టారని, కానీ ఈ నెల 14వ తేదీ వచ్చినా అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు వేతనాలు చెల్లించలేదని విమర్శించారు. పది నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెలు చెల్లించని దుస్థితి నెలకొందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులను

వివరాలు 2లో..

## తిరుమలలో 10 రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు... టోకెన్లు ఉన్నవారికే దర్శనం



- తిరుమల కొండపై జనవరి 10 నుంచి వైకుంఠ ద్వార దర్శనాలు
- కీలక నిర్ణయాలు తీసుకున్న టీటీడీ బోర్డు
- వీఐపీ దర్శనాలు పది రోజుల పాటు రద్దు
- సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యత ఇస్తామన్న బీఆర్ నాయుడు

వివరాలు 2లో..

## 'అన్నదాతకు అండగా వైసీపీ' నిరసనలపై మంత్రి నాదెండ్ల మనోహర్ సెటైర్లు



- వైసీపీ నాయకులు ధాన్యం బస్తాలతో వెళ్లి ఫొటోషూట్లు చేశారు
- విమర్శలు గుప్పించిన మంత్రి నాదెండ్ల
- వైసీపీ ప్రభుత్వ బకాయిలను కూడా చెల్లించామని వెల్లడి
- చంద్రబాబు, పవన్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తుంటారన్న మంత్రి

వివరాలు 2లో..

# సంక్షేమ వసతి గృహాలు ఇక.. బహుళ నైపుణ్య కేంద్రాలు

'తెలంగాణ విద్యార్థులను దేశ సంపదగా మార్చేందుకు చర్యలు చేపట్టాం. రాష్ట్రంలోని 3900 సంక్షేమ వసతిగృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీస్తాం. వీటిని బహుళ నైపుణ్యాల విద్యాసంస్థలుగా తీర్చిదిద్దనున్నాం. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లోనే చదువుకునేలా కార్యాచరణ రూపొందించనున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వసతిగృహాల్లో పిల్లల కోసం 'కామన్ డైట్' పథకాన్ని హైదరాబాద్ శివారు చిలుకూరులోని సాంఘిక సంక్షేమ వసతిగృహంలో సీఎం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ వసతిగృహాల్లో చదువుకునే విద్యార్థులందరికీ ఒకే తరహా భోజనం ఇచ్చేందుకు కామన్‌డైట్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించామని తెలిపారు. డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం ఒక్కసారిగా పెంచామని గుర్తుచేశారు.

**సమస్యలకు మనదే బాధ్యత**

అన్ని కేటగిరీల సంక్షేమ వసతిగృహాలు, కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పెట్టే అన్నంలో పురుగులొస్తున్నాయని, ఫుడ్ పాయిజన్ జరిగిందని పత్రికల్లో, టీవీల్లో వార్తలొస్తున్నాయి. పిల్లలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, చలికాలంలో వారికి రగ్గులు కూడా లేవని, కొన్నిచోట్ల తాగునీరు ఉండడం లేదని విమర్శలొస్తున్నాయి. వీటన్నిటికీ మనమే బాధ్యత వహించాలి. గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులతో తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నారు. అలాంటి పేద పిల్లలకు నాసిరకం ఆహారం ఇవ్వడం సరికాదు. అందుకే నిధుల సమస్య రాకుండా.. ప్రతినెలా పదో తేదీ లోపు అన్ని సంక్షేమ వసతిగృహాల బిల్లులు మంజూరయ్యేలా గ్రీన్‌ఛానెల్‌ను ఏర్పాటు చేశాం. భోజన నాణ్యతను పరిశీలించేందుకు స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు హాస్టళ్లను సందర్శించాలని ఆదేశిస్తున్నాం. మెస్ మేనేజ్‌మెంట్ కమిటీలో విద్యార్థులను భాగస్వాములను చేయాలి. ఏటా విద్యాసంవత్సరం ప్రారంభంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం ఇవ్వాల్సి ఉండగా... వాటిని సక్రమంగా ఇవ్వడం లేదు. యూనిఫాం కుట్టే బాధ్యతను స్వయంసహాయక సంఘాలకు అప్పగించాం. పాఠ్యపుస్తకాలు ముందుగానే సిద్ధం చేయాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.

**విద్యార్థుల సంఖ్యను పెంచుదాం**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలి. తల్లిదండ్రులను కలుసుకుని.. సర్కారీ బడుల్లో బోధన నైపుణ్యాలు, ఆంగ్ల మాధ్యమం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాల గురించి వివరించాలి. పాఠశాలల మెరుగు కోసం కార్యాచరణ రూపొందించాం. బడ్జెట్‌లో విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయించాం.

**అంతర్గత నైపుణ్యాలకు ప్రోత్సాహం**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల్లో అంతర్గత నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ కేంద్రాలు, యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలు, యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం వంటివి ఏర్పాటు చేస్తున్నాం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు.

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సీఎం**

చిలుకూరు సాంఘిక సంక్షేమ వసతిగృహంలో కామన్‌డైట్ పథకం ప్రారంభించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యార్థులతో కాసేపు సరదాగా మాట్లాడారు. సీఎంతో మాట్లాడుతున్నందుకు నీకు ఎలా ఉందని ఆయన ఒక విద్యార్థిని ప్రశ్నించగా.. చాలా సంతోషంగా ఉందని అతడు బదులిచ్చాడు. మరో విద్యార్థితో మాట్లాడుతూ.. భవిష్యత్తులో నీవు ఏం కావాలనుకుంటున్నావని అడిగారు. మృదంగం వాయించిన విద్యార్థులను, పాటపాడిన మరో విద్యార్థిని అభినందించారు. ఇంటర్మీడియెట్‌లో అత్యధిక మార్కులు సాధించి ఐఐటీ, వైద్యకళాశాలల్లో చదువుకొంటున్న విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు బహూకరించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి శ్రీధర్, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి అలుగు వర్షిణి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ శోభారాణి, రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డి, రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది

- మొదటి పేజి తరువాయి

తమ పరిపాలనను చూసి ప్రజలు తమకు వరుసగా అవకాశాలు ఇస్తున్నారని తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు అండగా ఉంటామన్నారు. ఈ దేశాన్ని ఒక కుటుంబం 55 ఏళ్లు పాలించిందని, ఆ కుటుంబమే ఈ దేశానికి ఎన్నో విధాలుగా నష్టం చేసిందన్నారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖ రాశారని పేర్కొన్నారు. ఆయన తప్పు చేస్తున్నాడని బాబూ రాజేంద్ర ప్రసాద్ చెప్పారని వెల్లడించారు.

కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారని మోదీ అన్నారు. ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులను కాలరాశారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మందిని జైళ్లకు పంపించారని, కోర్టుల నోరు, పత్రికల గొంతు నొక్కేశారన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక కుట్రలు చేశారని ధ్వజమెత్తారు. సోనియా గాంధీ కీలక నిర్ణయాలు తీసుకునేవారని మాజీ ప్రధాని మన్మోహన్ అన్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనకు ఈ వ్యాఖ్యలే నిదర్శనమన్నారు.

**అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర**

మన దేశ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యత దక్కాలన్నారు. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని తెలిపారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలన్నారు. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ గొప్ప విధానమని ప్రధాని అన్నారు. కొంతమంది స్వార్థపరుల వల్ల స్వాతంత్ర్యం వచ్చాక మనం అనేక కష్టాలు పడ్డామన్నారు. బానిసత్వంలో ఉన్నవాళ్లు మన దేశ అభివృద్ధికి ఆటంకం కలిగించారని ఆరోపించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారని విమర్శించారు. పేదలు ఉపాధిని వెతుక్కుంటూ వివిధ ప్రాంతాలకు వెళ్తారని అందుకే వన్ నేషన్ వన్ రేషన్ కార్డు విధానాన్ని తీసుకొచ్చామన్నారు. మన రాజ్యాంగం అన్ని భాషలను గౌరవించిందన్నారు. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం ఏర్పడుతుందన్నారు.

# తిరుమలలో 10 రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు...

:టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బీఆర్ నాయుడు తిరుమల వ్యవహారాల్లో తనదైన ముద్రవేస్తున్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామని ఆయన తొలి రోజు నుంచి చెబుతున్నారు. ఈ క్రమంలో తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు.జనవరి 10 నుంచి 19 వరకు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్నట్టు బీఆర్ నాయుడు నేడు ఒక ప్రకటనలో వెల్లడించారు. అయితే, ఈ సమయంలో అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు రద్దు చేస్తున్నట్టు తెలిపారు. టోకెన్లు కలిగిన భక్తులకు మాత్రమే స్వామివారి దర్శనాలకు అనుమతి ఇస్తున్నట్టు స్పష్టం చేశారు.

ఎంతో విశిష్టత కలిగిన వైకుంఠ ఏకాదశి పర్వదినం నేపథ్యంలో తిరుమల ఆలయంలో ప్రతి ఏడాది వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తుండడం తెలిసిందే. ఈ మేరకు టీటీడీ ఇప్పటి నుంచే విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకుంది. మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ అధికారులు, మాజీ చైర్మన్ లను వైకుంఠ ఏకాదశి (జనవరి 10) రోజున దర్శనాలకు అనుమతించబోమని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. జనవరి 10 నుంచి 19 వరకు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్టు తెలిపారు. అంతేకాకుండా, పసిబిడ్డలు, దివ్యాంగులు, వృద్ధులు, రక్షణ శాఖ, ఎన్నారై

తదితర విశేష దర్శనాలను ఈ పది రోజుల పాటు రద్దు చేస్తున్నామని బీఆర్ నాయుడు వివరించారు.

ఇక... దర్శన టోకెన్లు, స్పెషల్ దర్శన్ టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తామని... టోకెన్లు లేని భక్తులను తిరుమల కొండపైకి అనుమతిస్తాం కానీ, స్వామి వారి దర్శనానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. భక్తులకు కేటాయించిన టైమ్ స్లాట్ ప్రకారం, నిర్ణీత సమయానికి క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని సూచించారు.

గతంలో మాదిరిగా భారీ క్యూలైన్లు ఇక ఉండవని, ఈసారి సాధ్యమైనంత మేర గరిష్ఠ సంఖ్యలో భక్తులకు స్వామివారి దర్శనం కల్పించే ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. గోవిందమాల ధరించిన భక్తులకు ఎటువంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవని... దర్శన టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకే శ్రీవారి దర్శనం అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

## 'అన్నదాతకు అండగా వైసీపీ' నిరసనలపై మంత్రి నాదెండ్ల మనోహర్ సెటైర్లు

'అన్నదాతకు అండగా వైసీపీ' పేరిట విపక్ష పార్టీ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంపై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కలెక్టరేట్ల వద్దకు ధాన్యం బస్తాలు తీసుకెళ్లి ఫొటోషూట్లు చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గత సీజన్‌లో వైసీపీ ప్రభుత్వం గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీస సేకరణ కూడా చేపట్టలేదని, ఎందుకు చేయలేకపోయారని మంత్రి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.రైతుల సమస్యలకు పరిష్కారాలు చూపించే విషయంలో చంద్రబాబు సర్కారు ముందుంటుందని, అన్నదాతలకు అండగా నిలుస్తుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ధాన్యం కొనుగోలు విషయంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతన్నలకు బకాయిలు చెల్లించకుండా మోసం చేసిందని, వైసీపీ సర్కారు చెల్లించాల్సిన బకాయిలను కూడా కూటమి ప్రభుత్వమే చెల్లించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా శనివారం ఆయన స్పందించారు.రైతులకు ఏ ప్రభుత్వం అండగా నిలబడుతుందో జనాలకు తెలుసునని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వంలో గత ఖరీఫ్ సీజన్‌లో డిసెంబర్ 13 నాటికి 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారని, అయితే కూటమి ప్రభుత్వం ఈ సీజన్‌లో ఇప్పటికే 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని ఆయన వివరించారు.ఈ ఏడాది సంక్రాంతి పండుగ రాకముందే రైతుల కళ్లల్లో సంతోషం కనిపిస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవదని ఆయన పునరుద్ఘాటించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టారని తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ వార్నింగ్ ఇచ్చారు.

# రెండు వారాలు.. మూడు అల్పపీడనాలు

- మొదటి పేజి తరువాయి

అది తీవ్ర అల్పపీడనంగా బలపడింది. దీని ప్రభావంతో తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తాయి. సోమవారం ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. రెండు రోజుల్లో మరింత బలపడి తమిళనాడు తీరం వైపు ప్రయాణించనుంది. దీని ప్రభావంతో మంగళ, బుధవారాల్లో తమిళనాడు, రాష్ట్రంలోని ఉమ్మడి ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశముంది. ఈ అల్పపీడనం వాయుగుండంగానూ రూపాంతరం చెందుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అది తీరాన్ని తాకిన వెంటనే 17న అండమాన్ పరిసరాల్లో మరో అల్పపీడనం ఏర్పడవచ్చని ఐరోపాకు చెందిన మోడల్ సూచిస్తోంది.

**పెరిగిన చలి తీవ్రత**

ఉత్తర భారతంలో వీస్తున్న చలిగాలుల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం మినహా రాష్ట్రవ్యాప్తంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయాయి. అనంతపురం, కర్నూలు, చిత్తూరు, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో 18 డిగ్రీల కంటే తక్కువగా, ఏజెన్సీ ప్రాంతాల్లో 16 డిగ్రీల కంటే దిగువన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం రాత్రి అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం కుంతలం గ్రామంలో అత్యల్పంగా 8.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సోమ, మంగళవారాల్లో అరకు, సాలూరు తదితర ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**చురుకుగా రుతుపవనాలు**

ఈశాన్య రుతుపవనాలు చురుకుగా కదులుతుండటం, థాయ్‌లాండ్ పరిసరాల్లో పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో వెనువెంటనే అల్పపీడనాలు ఏర్పడుతున్నాయని ఐఎండీ పూర్వ డైరెక్టర్ జనరల్ కేజే రమేశ్ పేర్కొన్నారు. వీటి ప్రభావంతో ఈ నెలాఖరు వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురవొచ్చని తెలిపారు. సోమవారం ఏర్పడనున్న అల్పపీడనం తీరానికి దగ్గరగా వస్తే చలి తీవ్రత కొంత తగ్గుతుందన్నారు.

## పదవులొచ్చాయని ప్రజల్ని నిర్లక్ష్యం చేస్తే కుదరదు

'పదవులొచ్చేశాయి కదా.. అని ప్రజల్ని, పార్టీని కొందరు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇది తగదు. పార్టీ వల్లే ఏ పదవైనా అని గ్రహించి ప్రవర్తించాలి. ఎమ్మెల్యే అయిపోయాను కదా, నాకేంటి అన్నట్టు ఉండకూడదు. సామాన్యుల్ని కలవాలి. వారి కష్టసుఖాల్ని తెలుసుకుని, అక్కున చేర్చుకోవాలి' అని చంద్రబాబు పార్టీ నేతలకు తేల్చిచెప్పారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉన్న ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. సభ్యత్వ నమోదు సహా పలు అంశాలపై సమీక్షించారు. ఎప్పటి నుంచో పార్టీలో ఉంటున్నాం కదా అంటే గౌరవిస్తాం కానీ.. పదవులివ్వబోమని స్పష్టం చేశారు. ప్రజల్లో ఉండి బాగా పనిచేసిన వారికి, క్షేత్రస్థాయిలో ఓట్లు వేయించేవారికే పదవులని పేర్కొన్నారు. 'కొందరు ఎమ్మెల్యేలు క్యాడర్‌తో కలవకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అలా కుదరదు. పార్టీ శ్రేణులతో కలిసి పనిచేయాల్సిందే. వారి సమస్యల్ని పరిష్కరించాల్సిందే. మిత్రపక్షాలతోనూ సమన్వయంతో వ్యవహరించాలి. కాదని తల ఎగరేస్తే ప్రజలు అన్నీ గమనిస్తూ ఉంటారు' అని చంద్రబాబు హెచ్చరించారు. ఎవరిని, ఎప్పుడు, ఎక్కడ పెట్టాలో తనకు తెలుసన్నారు. 'పనితీరు ఆధారంగా ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుంది. పదవుల కోసమే పార్టీలో ఉంటామంటే కుదరదు. కష్టపడనిదే ఏదీ రాదన్న విషయాన్ని గ్రహించాలి. పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు సేవ చేస్తేనే రాజకీయాల్లో కొనసాగుతారు. రాజకీయ సుస్థిరత ద్వారానే 'స్వర్ణాంధ్ర విజన్-2047' సాధించగలం. కాబట్టి రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలి' అని చంద్రబాబు తెలిపారు.

**పెండింగ్ బిల్లుల మంజూరు ముగ్గురు మంత్రులకు అప్పగింత**

వైకాపా ప్రభుత్వం కక్ష సాధింపులతో నిలిపేసిన బిల్లుల సమస్య పరిష్కారాన్ని మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్‌కు అప్పగిస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. నీరు- చెట్టు, నరేగా బిల్లుల్ని ఇప్పటికే కొంతమేర ఇచ్చామని.. మిగిలిన మొత్తం త్వరలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి నలుగురిలో ఒకరు తెదేపా సభ్యత్వం తీసుకొనే పరిస్థితి రావాలన్నారు. 'ఇప్పటి వరకు మొత్తం 73 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయి. ఇందులో 54 శాతం కొత్తవారే. తెలంగాణలో 85 వేల సభ్యత్వాలు నమోదయ్యాయి. రాజంపేట (1.18 లక్షలు), నెల్లూరు నగరం (1.06 లక్షలు), కుప్పం (1.04 లక్షలు), పాలకొల్లు (1.02 లక్షలు), మంగళగిరి (90 వేలు) టాప్-5లో ఉన్నాయి. కార్యకర్తల సంక్షేమంతో పాటు తలసరి ఆదాయం పెంచడంపైనా దృష్టి పెడతాం' అని చెప్పారు.

## ఫొటోలకు పోజులు కాదు..పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి

- మొదటి పేజి తరువాయి

తల్లిదండ్రులలో ఆవేదన కలిగించారని ఫైర్అయ్యారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. 'బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరె స్ట వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆస్పత్రి బెడ్లను ఎక్కించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆస్పత్రిలో బెడ్ల కోసం పోటీ. దొంగలుపడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు. గురుకు లాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు. -పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి. కెమె రాల ముందు హంగామా చేసుడు కాదు-గురుకుల బిడ్డల గుం డెచప్పుడు వినండి. మంది మార్బలంతో దండయాత్ర చేయ కండి- గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి. ఎ ట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ' అంటూ ట్వీట్ చేశారు.

## త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ

- మొదటి పేజి తరువాయి

లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. అలాగే త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు.

## గ్రూప్-2పై అనుమానాలొద్దు.. తొందరగానే ఫలితాలు విడుదల చేస్తాం

**హైదరాబాద్ పెన్ పవర్:**నేడు ,రేపు జరగనున్న గ్రూప్-2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. నాంపల్లిలోని టీజీపీఎస్సీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని, అభ్యర్థులు ఎలాంటి అనుమానాలు, అపోహలు పెట్టుకోకుండా ఎగ్జామ్స్ రాయాలని తెలిపారు. మెరిట్ ప్రకారమే అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. 2015లో గ్రూప్-2 నోటిఫికేషన్ అమలుకు చాలా సమయం తీసుకున్నారని, ఈసారి తొందరగానే ఫలితాలు విడుదల చేస్తామన్నారు. పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పది రోజులుగా అన్ని అంశాలను సమీక్షించినట్లు తెలిపారు. ఇక ప్రశ్న పత్రాలకు సంబంధించి 58 చోట్ల స్టోరేజ్ పాయింట్లు పెట్టామన్నారు. అభ్యర్థికి తప్ప ప్రశ్నాపత్రం ఎవరికీ తెలిసే ఛాన్సే లేదన్నారు. ఈసారి 5.51 లక్షల మంది అభ్యర్థులు పరీక్షలు రాయనుండగా, అందరికీ బయోమెట్రిక్ తప్పనిసరి చేశామన్నారు. టీజీపీఎస్సీపై నమ్మకముంచి అభ్యర్థులు పరీక్షలు రాయాలని, మెరిట్ ఉంటే మిమ్మల్ని ఎవరూ ఆపలేరని బుర్రా వెంకటేశం చెప్పుకొచ్చారు.

## నేను ఎక్కడికీ పారిపోలేదు.. ఇంట్లోనే ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నా

- మొదటి పేజి తరువాయి

పరస్పర ఫిర్యాదులు చేయడంతో మొదలైన రచ్చ చాలా మలుపులు తిరిగింది. ఆస్తి పంపకాల విషయంలో చర్చలకు మంచు మనోజ్, మోహన్ బాబు, మంచు విష్ణు ఓకే చెప్పటంతో వివాదం కాస్త సద్దుమణిగింది. అయితే..మోహన్ బాబు తన లైసెన్సుడ్ గన్ ని పోలీసులకు సబ్మిట్ చేయకపోవడం, మోహన్ బాబు బెయిల్ పిటిషన్ ను కోర్టు రిజెక్ట్ చేసిందంటూ వార్తలు రావడంతో ఈ వివాదం మళ్ళీ తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో మోహన్ బాబు పరారీలో ఉన్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై స్పందించారు మోహన్ బాబు. తాను ఎక్కడికి పారిపోలేదని, ఇంట్లోనే ట్రీట్మెంట్ తీసుకుంటున్నాని స్పష్టం చేశారు.తన బెయిల్ పిటిషన్ ను కోర్టు తిరస్కరించిందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని.. బెయిల్ పిటీషన్ ను కోర్టు కొట్టేయలేదని అన్నారు మోహన్ బాబు.. తాను ఇంట్లోనే ఉన్నానని.. చికిత్స పొందు తున్నానని స్పష్టం చేశారు మోహన్ బాబు. వాస్తవాలు తెలుసుకొని ప్రసారం చేయాలని మీడియాకు విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు మోహన్ బాబు. ఈ మేరకు ఎక్స్ లో ట్వీట్ చేశారు మోహన్ బాబు.

## ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిందేమీ లేదు

- మొదటి పేజి తరువాయి

కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు ఉత్తర్వులు ఉంటే తప్ప హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని, వారి కుటుంబాలను క్షోభకు గురి చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, రిటైర్డ్ టీచర్లు, ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు... ఇలా ఎంతోమందికి సకాలంలో వేతనాలు రావడం లేదని, దీంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చేస్తున్న ప్రచారం ఇకనైనా ఆపాలన్నారు.

## బూర్గంపహాడ్ మండలంలో 60 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్ల ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం



సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ షౌకత్ అలి డిసెంబర్ 14: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ మండల పర్యటనలో భాగంగా సారపాకలో ఎమ్మెల్యే పాయం ను కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో సత్కరించి పూలదండలు వేసి హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికినారు. సారపాక పంచాయతీలోని రాజీవ్ నగర్, మహేంద్ర కాలనీ ,విజయనగర్ తండా, గాంధీనగర్, పాల కేంద్రం లో 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 13 సిసి రోడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు . అనంతరం గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామస్తులు పలు సమస్యలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకోరాగా సంబంధిత అధికారు లకు తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల కోరిక మేరకు రోడ్లను వేయించి ప్రజల సమస్యలను తీర్చిన ఎమ్మెల్యే పాయం ను ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు బూర్గంపహడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మహిళా నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 35 వ వార్డు లో మహిళ గర్భిణులకు ఫ్రూట్స్ చీరల పంపిణీ

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీతంరాజు సుధాకర్ విల్లూరి



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 14 : విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్టీఆర్ వైద్య సేవ కమిటీ చైర్మన్ సీత%శీ%రాజు సుధాకర్ ఆధ్వర్యంలో 35వ వార్డు పరిధిలో సుమారు నూరు మంది మహిళల సోదరీమణులకు గర్భిణులకు మొన్న జరిగిన ఎలక్షన్ లో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన మహిళా సోదరీ గర్భిణులందరికీ కూడా రుణం తీర్చుకోవాలని ఆలోచనతో వారందరికీ కూడా రేపు రాబోయే రోజుల్లో చక్కని శిశువు కి మంచి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని సీత%శీ%రోజు సుధాకర్ న్యూట్రిషన్ ఫుడ్ హార్లిక్స్ స్వీట్స్ కొబ్బరిబండాలు చీరలు రవిక గాజులు, పసుపు, కుంకుమ ఏర్పాటు చేసి వారందరికీ కూడా శ్రీమంతాలు ఏర్పాటు చేయడం జరిగినది కార్యక్రమంలో 35వ వార్డ్ కార్పొరేటర్ స్టాండిగ్ కమిటీ మెంబెర్ విలురి భాస్కరరావు వార్డ్ టిడిపి ప్రెసిడెంట్ బుచ్చా రాము రెడ్డి మరియు టిడిపి నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగినది.

## చెన్నయ్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మేల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

● షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్,విష్ణుకుమార్ రాజు, పలువురు ప్రముఖులతో హాజరైన ప్రముఖ సినీ నటి శ్రీలీల



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 14 : విశాఖ లో చెన్నయ్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది .ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులతో పాటు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ప్రముఖ సినీనటి శ్రీ లీల ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అధునాతన కలెక్షన్లతో, ప్రజలందరినీ ఆకర్షిస్తుందని అన్నారు. చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభించడం సంతోషంగా ఉందని, షో రూమ్ వల్ల ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది అన్నారు. ప్రజల అభిరుచికి తగ్గట్టుగా వస్త్రాలు అందిస్తున్న చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందరికి అందుబాటు ధరలో వస్త్రాలు లభిస్తాయని, కంచి, ధర్మవరం ,పట్టు వస్త్రాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మేల్యే పల్లా శ్రీనివాస్ ,నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 11వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

● ప్రతీ విద్యార్థికి చదువుతో పాటు నైపుణ్యం కూడా ఉండాలని అప్పుడే ఏ రంగంలో అయిన రాణించగలరని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.



సీకే న్యూస్ డిసెంబర్ 14 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్
ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాలలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వరంగల్ 11వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో మెరుగైన విద్య అందించాలని 10ఏళ్ల క్రితం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించారాని ఈ సందర్భంగా ఢిల్లీ పబ్లిక్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత స్థానాలలో భారతీయులే ఉన్నారని చదువుతో పాటు నైపుణ్యం ఉంటే ఏ రంగంలో అయిన రాణించవచ్చని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75ఏళ్ళు గడిచిన విద్య, వైద్య రంగాలలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రంగాలలో అభివృద్ధి జరగాలంటే పెట్టుబడులు పెట్టాలని ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని అన్నారు. నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడంతో నేడు విద్యను కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దేశంలో విద్య పరంగా అసమానతలు ఏర్పడడం వల్ల అందరికీ ఒకే రకమైన విద్య అందడం లేదని వెల్లడించారు. ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థి కార్పొరేట్ పాఠశాలలో చదివే విద్యార్థితో పోటీ పడలేక పోతున్నారని నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో విఫలం అవుతున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు. విద్యతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. భవితరాలు ప్రపంచంతో పోటీ పడాలంటే ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ గోపాల్ రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రాజీ రెడ్డి, వైస్ చైర్మన్ రవి కిరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో వెలగపూడి పర్యటన



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 14 : విశాఖ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు 20వ వార్డులో పర్యటించారు. 20వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు బైరెడ్డి పోతన్న రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో కాగితాల వారి వీధి, మునసబు వారి వీధి లాసన్సు బే కాలనీ పరిసర ప్రాంతాల్లో పర్యటించి వార్డులో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలువలు, రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీల సమస్యలు త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మరడ సీతన్న, కంబాపు శివారెడ్డి, బైరెడ్డి గోవింద రెడ్డి, జ్యోతి, వాసు, మురళి, మూర్తి, అఖిల్, నరేంద్ర, శ్రీను, రంగ మరియు కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని విజయప్రదం చేయండి : తపస్




డిసెంబర్ 14 (సీ కే న్యూస్) చేగుంట : చేగుంట లోని మండల వనరుల కేంద్రం లో పెండింగ్ లో ఉన్న డిఏ, పెండింగ్ బకాయిలను చెల్లించాలని, పిఆర్సి ప్రకటించి, వెంటనే అమలు చేయాలని, జీఓ 317 బాధితులకు న్యాయం చేయాలని, సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని హైదరాబాదులో ఈ నెల 17వ తేదీన ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ ఉద్యోగ ఉపాధ్యాయులను కోరారు. తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, తపస్ జిల్లా నాయకులు సురేందర్,దేశపతి కృష్ణమూర్తి, రేఖ, సుమతి,అమరేశ్వరి,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అఖిలభారత దళిత హక్కుల ఉద్యమ రెండవ మహాసభ పత్రిక విడుదల



సీకే న్యూస్ డిసెంబర్ 14 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్: ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో డి హెచ్ పి ఎస్ మండల కార్యదర్శి రాజారపు రత్నం,ఆధ్వర్యంలో ఏఐడిఆర్ఎం దళిత హక్కుల ఉద్యమ రెండవ మహాసభల పత్రికను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా డి హెచ్ పి ఎస్ నిర్మాణ బాధ్యులు,మద్దెల ఎల్లేష్ డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు,నిమ్మల మనోహర్ జిల్లా డి హెచ్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు పూర్తి చేసుకున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ దళితులకు అందడం లేదని భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటు హక్కును కల్పించడం సమన్యాయ కల్పనలో మన ప్రభుత్వాల కృషిలో లోపం కనిపిస్తున్నది. తరతరాలుగ అణిచివేత అంటరానితనము వివక్షత దోపిడీ పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం కలసికట్టుగా అందరు పోరాడాలని దళితుల వాటా కోసము సమర శంఖము పూరించడానికి 2025 జనవరి 5 6 7 తేదీలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ హైదరాబాదు జరిగే రెండవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,మాలోత్ శంకర్ నాయక్ డి హెచ్ పి ఎస్ ధర్మసాగర్ మండల సహాయ కార్యదర్శి,రాజారపు దేవయ్య సిపిఐ గ్రామ కార్యదర్శి,గోకుల డి హెచ్ పి ఎస్ మండల ఉపాధ్యక్షులు,బొడిగె కమలాకర్,రాసమల్ల దీన,కొత్తపెల్లి బిక్షపతి, ఆకారపు నాగయ్య, జిట్ట కుమార్,అగస్టీన్ రాహుల్, శ్రీనివాస్, హర్ష, తదితరులు పాల్గొన్నారు.


## 6 మరియు 7 బ్యాచ్ల సంబంధించి పూర్వ విద్యార్థుల వీడ్కోలు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 14 : డాన్ బాస్కో నవజీవన్ బాలభవన్ విశాఖపట్నం పరిధిలోని కోట వీధి ఫెర్రి రోడ్డు టైలరింగ్, బ్యూటీషన్ సెంటర్లో 6 మరియు 7 బ్యాచ్లకు సంబంధించి పూర్వ విద్యార్థుల వీడ్కోలు మరియు కొత్త విద్యార్థులకు స్వాగత సభ ఘనంగా జరిగింది. 39వ వార్డు కార్పొరేటర్. మహమ్మద్ సాదిక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు డాన్ బాస్కో సంస్థ సమాజానికి చేస్తున్న సేవ ఎనలేనిదని, భవిష్యత్తులో స్కిల్ ట్రైనింగ్ విషయంలో వారు ఏ కార్యక్రమాన్ని ప్రారంభించినా, తమ వంతు సహాయం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. డాన్ బాస్కో విశాఖపట్నం సంస్థ డైరెక్టర్ అరుల్స్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను అభినందించి, కొత్త విద్యార్థులకు స్వాగతం పలికారు. సెంటర్లో ఇస్తున్నటువంటి స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం సద్వినియోగం చేసుకుని మీ భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని సూచించారు. సెంటర్ టైలరింగ్ టీచర్ ప్రభావతిని, క్రాంతిల సేవలను అభినందించారు. ఈ స్కిల్స్ ట్రైనింగ్ లో ఎవరైనా చేరవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఈ సదస్సులో బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

## డైట్ మెనూ ప్రారంభోత్సవం వేడుక కార్యక్రమంలో పాల్గొని డైట్ మెనూ ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం పాయంవెంకటేశ్వర్లు

ఎమ్మెల్యే పాయం కి గౌరవ వందనం చేసి ఘన స్వాగతం పలికిన ఎన్సిసి విద్యార్థులు



సి కె న్యూస్, బూర్గం పహడ్ డిసెంబర్ 14,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఉప్పుసాక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ఉప్పుసాక లో నిర్వహించిన డైట్ మెనూ ప్రారంభోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. సరస్వతీదేవి విగ్రహానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి,సర్వేపల్లి రాధాకృష్ణన్, విగ్రహానికి ,అంబేద్కర్ విగ్రహాలకు కొబ్బరికాయలు కొట్టి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పాయం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కు ప్రధాన పాత్ర పోషిస్తూ విద్యార్థులకు పెద్ద పీఠం వేసిందని అనేక గ్రామాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులకు హాస్టల్ వసతులను దృష్టిలో పెట్టుకుని డైట్ మెనూ ప్రారంభించిందని విద్యార్థుల తల్లిదండ్రులు మీ బిడ్డలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని మీ బిడ్డలు ఉన్నత చదువు చదివి రేపటి భవిష్యత్తుకు అనేక రంగాలలో ఉద్యోగాలు సాధించి దేశానికి కుటుంబానికి ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై మొయ్యలేని భారాన్ని మోపి రాష్ట్రంపై ఆర్థిక భారాన్ని పెంచిందని అయినా గాని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలను నెరవేరుస్తూ ప్రజల ఆశీస్సులు పొందుతుందని తెలియజేశారు ఎన్సిసి విద్యార్థికి గోల్డ్ మెడల్ అందజేశారు అనంతరం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో హాస్టల్లో వారితో ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, పేరెంట్స్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు


## భీమునిపట్నం ఉన్నత పాఠశాలలో శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 14 : శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో, భీముని పట్నం ఉన్నత పాఠశాలలో, శ్రీ స్వామి వివేకానంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఓ .పి కి 150 మంది నమోదు కాగా, 40 మంది ఆపరేషన్ల నిమిత్తం ఎంపికయ్యారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ గంట నూకరాజు మాట్లాడుతూ, ఈ భీమునిపట్నం ప్రాంతంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినందుకు హెచ్ .ఎం . రమణ మాస్టర్ కి, వివేకానంద సంస్థ వారికి, శంకర్ ఫౌండేషన్ వారికి అభినందనలు తెలియజేశారు. విశాఖపట్నం ప్రాంతంలోనే కాకుండా అన్ని ప్రాంతాల్లోన అలాగే మన్యం ప్రాంతాల్లో కూడా శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ వై . రాజు మరియు భీమిలి పట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొన్నగంటి. రమణ, సుభాషిణి, వివేకానంద సంస్థ ముఖ్య సభ్యులు ఈశ్వరరావు, సంస్థ సభ్యులు త్రినాధరావు ,జి . రాము మరియు సంస్థ మహిళ సభ్యులు ఉమాదేవి, రత్న, సుజాత, కనకమహాలక్ష్మి మొదలైన వారు పాల్గొన్నారు.

# విశాఖ లో ఎన్ టి ఆర్ వజ్రోత్సవము వేడుకలు

## ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ విశాఖ జిల్లా కో-ఆర్డినేటర్ గా పూతి వెంకట రెడ్డి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 14 :** ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఫిలిం సాంబార్స్ ఆఫ్ కామర్స్ మెంబర్స్ జ్యోతి ప్రజ్వలనతో మొదలుపెట్టి విశ్వ విఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ విశాఖ జిల్లా కోఆర్డినేటర్ గా పూతి వెంకటరెడ్డికి బాధ్యతలు అప్పగించి, ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఫిలిం ఛాంబర్ కార్యవర్గ సభ్యులు ఆయనకు సన్మానం చేశారు, ఈ సందర్భంగా కో -ఆర్డినేటర్, పూతి వెంకటరెడ్డి మాట్లాడుతూ మద్రాసులో తెలుగు సినిమా పరిశ్రమ ఉన్న తొలినాళ్లలో శ్రీ నందమూరి తారక రామారావు, మనదేశం సినిమాలో ఒక చిన్న బ్రిటిష్ పోలీసు పాత్ర తో నటుడిగా, తెలుగు సినీ రంగప్రవేశం చేసి, ఆ తర్వాత తన నటనా ప్రతిభతో ఎన్నో రకాల పాత్రలు పోషించి, ఆ పాత్రలు ఆయన తప్ప వేరే ఎవ్వరూ పోషించలేరు అని నిరూపించుకొని, తెలుగు ప్రేక్షకుల గుండెల్లో గూడు కట్టుకొని, తెలుగు చిత్రపరిశ్రమ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన వ్యక్తి ఎన్టీఆర్! ఆయన మనదేశం సినిమాతో సినీ అరంగ్రేటం చేసి 75 సంవత్సరాలు దాటిన సందర్భంగా అలాంటి మహానుభావుని గొప్పతనాన్ని స్మరించుకొనుటకు ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి. డి.జనార్ధన్ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, అధ్యక్షుడు, ఏ.యం రత్నం,ప్రధాన కార్యదర్శి, జె.వి.మోహన్ గౌడ్ మరియు కమిటీ సభ్యుల ఆదేశాల మేరకు రాష్ట్రంలో జిల్లాల వారీగా కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 75 ఏళ్ల సినీ వజ్రోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఇదే రోజున ఆయన పైన విశాఖపట్నం భాధ్యతలు ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తన పైన నమ్మకంతో విశాఖ జిల్లా కో-ఆర్డినేటర్ గా ఫిల్మ్ ఛాంబర్ లో తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ఫిల్మ్ ఛాంబర్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. తన పైన ఉన్న ఈ అపర మైన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సినీ పరిశ్రమకు తన వంతు సేవలు అందిస్తానని, సినీ పరిశ్రమల్లో కష్టాలు ఎదుర్కొనే వారికి తనదైన శైలిలో, అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దలు, అధ్యక్షులు, ఎ.యం.రత్నం, కార్యదర్శి జె.వి.మోహన్ గౌడ్ ఆదేశాలు మేరకు నిర్వహించామని తెలిపారు! ఈ యొక్క కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శి, గంట్ల శ్రీనుబాబు,ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి,జి. శ్రీనివాసరావు, ఏపీ బి జె ఏ అధ్యక్షుడు, ఈరోతి ఈశ్వరరావు, ఎన్ యస్.మూర్తి రాష్ట్రా సంయుక్త కార్యదర్శి, ఎండీ.భాష, ఉపాధ్యక్షులు, సత్యనారాయణ రాజు, అల్లూరి జిల్లా కో-ఆర్డినేటర్,శ్రీనివాస్, అనకాపల్లి కో -ఆర్డినేటర్, పీ.వీ. మూర్తి,శ్రీకాకుళం, డా.పూతి వెంకట్ రెడ్డి, సింగర్,డబ్బింగ్ ఆర్టిస్ట్, నటుడు, జర్నలిస్ట్,ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ నిర్మాతల మండలి సభ్యులు విశాఖపట్నం కో ఆర్డినేటర్ గా,యమ్.కృష్ణ కిషోర్ తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (ఆంధ్రప్రదేశ్) ఉపాధ్యక్షుడు,కోరియోగ్రాఫర్,సీనియర్ జర్నలిస్ట్, సీనియర్ దర్శకులు, యన్ ఏ డి వెంకటేష్, నటుడు, దర్శకుడు, బోనెల రవి, ఫైట్ మాస్టర్ జానీ నటుడు కాస్ట్యూమ్ డిజైనర్ రమేష్ యాదవ్ తెలుగు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ కార్యనిర్వాక కార్యదర్శి జర్నలిస్ట్ వై. రాజశేఖర్ జి . విజయలక్ష్మి, జి. సౌమ్య, సాయి సంతోష్, సీనియర్ జర్నలిస్ట్, వెంకటరమణ, నటి నటులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పినపాక ప్రభుత్వ హాస్టలను సందర్శించిన తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ

- తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డైట్ మెమోను ప్రారంభించారు




**సి కె న్యూస్ పినపాక నియోజకవర్గం డిసెంబర్ 14**
పినపాక మండలంలోని ఐలాపురం, గిరిజన గురుకులం, ఎల్ సి రెడ్డి పల్లి ఏ జి హెచ్ ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాల, ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో కొత్త డైట్ మెనూ ప్రారంభించిన పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పెంచిన డైట్ మెనూను ప్రారంభించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్, స్టూడెంట్స్ తో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఐదవ తరగతి నుంచి పీజీ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్ లో డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు గతంలో ఉన్నదానికంటే ప్రస్తుత ప్రభుత్వం 40% పెంచిందని ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో సంక్షేమ స్కూల్స్, హాస్టల్స్ మరింత బలోపేతం అవుతాయన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని వెల్లడించారు. అన్ని పాఠశాలలో,కళాశాలలో విద్యాపరంగా పిల్లల అభివృద్ధికి టీచర్లు, లెక్చరర్లు పాటుపడాలని, ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ పాఠశాల, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినిలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట ఓనమాలను నేర్పిన మన్యం ముద్దుబిడ్డ బండారు చంద్రరావు......!



- సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య.
- అమరవీరుల త్యాగఫలమే భద్రాచల నియోజవర్గ అభివృద్ధి.....!.
- సిపిఐ (ఎం)సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్
- ఘనంగా బండారు చంద్రరావు 39 వ వర్ధంతి సభ.......!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 14,**దోపిడీకి గురవుతున్న ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉద్యమాల ఓనమాలను దిద్దిన మన్యం ముద్దుబిడ్డ బండారు చంద్రరావు అని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు.శనివారం సిపిఐఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరజీవి బండారు చంద్రరావు 39వ వర్ధంతి సభలో కనకయ్య మాట్లాడుతూ 1978 ఎమర్జెన్సీ నిర్బంధాన్ని సైతం ఎదుర్కొని ఈ ప్రాంత ప్రజల కోసం ఉద్యమాలను నిర్వహించిన చంద్రరావు, భీష్మారావు లపై అక్కస్సుతో నరంతక నక్సలైట్లు కాపు కాసి 1985 సంవత్సరం నవంబర్ 5వ తారీఖున పూర్వపు భద్రాచలం డివిజన్ లోని విఆర్ పురం మండలం
జీడిగుప్ప వద్ద కాపు కాసి అత్యంత కిరాతకంగా నరికారని ఆ దాడిలో భీష్మ రావు అక్కడికక్కడే మృతిచెందగా 38 రోజులపాటు మృత్యువుతో పోరాడి బండారు చంద్రరావు డిసెంబర్ 13న అమరుడయ్యారని గుర్తు చేశారు. భౌతికంగా చంద్రరావు మన మధ్య లేకపోయినా ఆయన నేర్పిన ఉద్యమ పాఠాలు ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బండారు చంద్రరావు పేరుమీద మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.
అమరవీరుల త్యాగఫలమే భద్రాచల నియోజవర్గ అభివృద్ధి.....
యలమంచి రవికుమార్
ఈ ప్రాంత ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన అమరవీరుల త్యాగ ఫలితంగానే భద్రాచలం నియోజవర్గం అభివృద్ధి చెందిందని సిపిఐ ఎం సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్ పేర్కొన్నారు. బండారు చంద్రరావు 39 వ వర్ధంతి సభకు రవికుమార్ హాజరై మాట్లాడారు. కుటుంబాల కంటే ప్రజలే ముఖ్యమని నమ్మి ఈ ప్రాంత ప్రజల కోసం తుది శ్వాస విడిచే అంతవరకు బండారు చంద్రరావు యలమంచి సీతారామయ్య టీవీఆర్ చంద్రం బిఎస్ రామయ్య శ్యామల వెంకటరెడ్డి బత్తుల భీష్మారావు వంటి నాయకులు ఉద్యమాలు నిర్మించారని గుర్తు చేశారు. కనీస మౌలిక వసతులు కూడా లేని రోజులలో ప్రజలను చైతన్య పరుస్తూ జమీందార్ గిరి, పెత్తందారులకు వ్యతిరేకంగా కూలిపోరాటాలు, ఆదివాసీల పోరాటాలు నిర్వహించి మన్యం అభివృద్ధికి బాటలు వేశారని అటువంటి అమరుల త్యాగాలతో నిర్మితమైన సిపిఐఎం పార్టీ ప్రస్తుతం కష్ట కాలంలో ఉన్నప్పటికీ తిరిగి పుంజుకొని భద్రాచలం గడ్డపై ఎర్రజెండాను ఎగిరేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజక వర్గం కోసం త్యాగాలు చేసిన అమరవీరుల చరిత్రలను నేటితరం యువతకు తెలియజేస్తూ పార్టీని పునర్మించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఈ సందర్భంగా రవికుమార్ పిలుపునిచ్చారు. చందర్రావు 39వ వర్ధంతి సభకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా పార్టీ జెండాను ఎలమంచి రవికుమార్ ఆవిష్కరించగా రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, చందర్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి సీత లక్ష్మి, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, చుక్క మాధవరావు,ఏ.రత్నం,ధనకొండ రాఘవయ్య, అజయ్ కుమార్, సంద్ర భూపేంద్ర ,నకరికంటి నాగరాజు, కనకశ్రీ , కుంజ శ్రీనివాస్ కోరాడ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# బీ.సీ.ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం.

- డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రమేష్ చంద్ర.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 14,**
అమర జీవి బండారు చందర్రావు 39 వ వర్ధంతి సందర్భంగా బండారు చందర్రావు(బీ.సీ.ఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడుతూ కరోనా సమయంలో బిసిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో కరోనా ఐసోలేషన్ కేంద్రం నిర్వహించటం, కరోనాతో చనిపోయిన వారికి అంత్యక్రియలు నిర్వహించటం, గోదావరి వరద బాధితులకు సహాయ కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ట్రస్ట్ ద్వారా సేవలు మరింత కొనసాగించాలని కోరారు. భద్రాచలం ప్రభుత్వ వైద్యశాల ఆర్. ఎం. ఓ డాక్టర్ సంతోష్ తన సిబ్బంది టెక్నీషియన్ శ్రీనివాసరావు మరియు సిబ్బంది సహకారంతో దాతల నుండి రక్తం తీశారు. ఈ కార్యక్రమాని కి ట్రస్టు కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు. జిందా ఫౌండేషన్ జిందా, అన్నవరపు కనకయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, యలమంచిలి రవికుమార్, కారం పుల్లయ్య, ఎంబీ నర్సారెడ్డి, గడ్డం స్వామి, సున్నం గంగా, వై వి రామారావు, పి సంతోష్ కుమార్,
డి.సీతాలక్ష్మి, బి.బి.జి.తిలక్, ఎన్ .లీలావతి, ఎం నాగరాజు, రాఘవయ్య, అజయ్ కుమార్,మచ్చ రమాదేవి, ఏజే గౌతమి, తదితరులు పాల్గొన్నారు. రక్తం ఇచ్చిన వారిలో భద్రాద్రి వాటర్ ప్లాంట్ అధినేత జె .రామాచారి, పృథ్వి ఫౌండేషన్ అధినేత పృథ్వి, జింద ఫౌండేషన్ సభ్యులు, ఉన్నారు. శిబిరం నిర్వహించడం ద్వారా వచ్చిన రక్తాన్ని గవర్నమెంట్ హాస్పిటల్ కి ఇచ్చారు.

# జీవో నెంబర్ 29 రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలి.

- ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు అన్యాయం.
- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పోల్ రాజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 14,**ఇటీవల తీసుకొచ్చిన జీవో 29 ను రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలని ఉద్యోగ నియమకాల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్రాజ్ అన్నారు. భద్రాచలం పట్టణ కేంద్రమైన అంబేద్కర్ సెంటర్ నందు జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడిపోల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ జీవో నెంబర్ 29వ ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 100 ఉద్యోగాలు ఉంటే 50 ఉద్యోగాలు ఫస్ట్ మెరిట్ లిస్ట్ ద్వారా తీయడం జరుగుతుందని అన్నారు. మిగతా 50 లో ఎస్సీలకు 16 శాతం ఎస్టీలకు 11% బీసీలకు 25% పద్ధతుల్లో ఉద్యోగ నియమకాలు నియమించ వారని పేర్కొన్నారు. ప్రస్తుతం జీవో నెంబర్ 29ను తేవడం ద్వారా మొదటి యాభై లో పదిమంది ఎస్సీలకు ఉద్యోగాలు వచ్చాయి అనుకుంటే, ఆ పది ఉద్యోగాలు వదిలి మిగతా ఆరు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మెరిట్ ద్వారా ఉద్యోగం వస్తే ఓపెన్ కాంపిటీషన్లో వదిలేయాలన్నారు. కానీ పదిమంది లెక్కకు తీసుకోవడం వల్ల ఆరుగురు ఎస్సీలను తీసుకొని 16% కోట అయిపోయిందని అంటున్నారని తెలియజేశారు. దీనివలన మరో పదిమంది దళిత విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర సమీక్షించి రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో హుస్సేన్, శ్యామ్, బర్ల రామకృష్ణ, శాంతిరాజ్, జస్వంత్, వెంకట్ ,హరి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులంలో కొత్త డైట్ మెనూ ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 14.**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పెంచిన డైట్ మెనూను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్, స్టూడెంట్స్ తో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఐదవ తరగతి నుంచి పీజీ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్ లో డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు గతంలో ఉన్నదాని కంటే ప్రస్తుత ప్రభుత్వం 40% పెంచిందని ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో... సంక్షేమ స్కూల్స్, హాస్టల్స్ మరింత బలోపేతం అవుతాయన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని వెల్లడించారు. అన్ని పాఠశాలలో, కళాశాలలో విద్యాపరంగా పిల్లల అభివృద్ధికి టీచర్లు, లెక్చరర్లు పాటుపడాలని, ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల యూ.ఆర్.జె.సి ప్రిన్సిపాల్ ఎస్.రమాదేవి, సి.ఓ.ఈ ప్రిన్సిపాల్ సుమలత, గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ తెల్లం నరేష్, సభ్యులు, పాఠశాల, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినిలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ - 2 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం.

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 14,** టీ జీ పీ ఎస్సీ గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. టిజిపీఎస్సీ నిబంధనల మేరకు ఆదివారం 15 మరియు సోమవారం 16 తేదీలలో జిల్లాలో టిజిపిఎస్సి గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 13465 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షకు హాజరుకానున్నారని ఇందుకు కొత్తగూడెం పట్టణంలో మొత్తం 38 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అభ్యర్థులందరూ పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ ఎటువంటి పొరపాట్లకు తాగు లేకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు .....





- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు
- 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంపు
- 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం
- గురుకులాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపు
- బోనకల్ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఉప ముఖ్యమంత్రి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 14:**
రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

శనివారం ఉప ముఖ్యమంత్రి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బ్యాండ్ మేళాలు, వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు.

ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని డిప్యూటీ సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, మానవ వనరులే రాష్ట్రంలో బలమైన వనరులని, వీరి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా ప్రజా ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకున్నదని అన్నారు.

ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.

పిల్లలు బాగా చదువుకొని విజయం సాధించాలని, విద్యార్థులు విజయం సాధిస్తే ప్రభుత్వం చాలా సంతోష పడుతుందని అన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌళిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు.

పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని, వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు.

డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీనివల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని, ఖజానాపై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు.

విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం లో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లి దండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు.

ప్రతి పేదవాడికి సమీకృత గురుకులాల్లో అడ్మిషన్స్ దొరికే వరకు అవసరమైన పాఠశాలల నిర్మాణం చేస్తామని అన్నారు. బోనకల్ మండలం లక్ష్మీపురం వద్ద యంగ్ ఇండియా సమీకృత విద్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశామని, త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామని అన్నారు. గురుకులాలకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటా మని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యాపకులు అంతే జాగ్రత్తగా చూసు కోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని , ఉపాధ్యాయులు పిల్లలచే పూజింపబడాలని కోరుకుంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు మహిళా సంఘాలచే కల్పించామని, గతంలో నిర్లక్ష్యం వహించిన డీఎస్సీని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టి 11 వేల మంది టీచర్లను భర్తీ చేశామని, త్వరలో మరో 6000 టీచర్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 55 వేలకు పైగా నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, స్వయం ఉపాధి ద్వారా మిగిలిన యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా 40 శాతం డైట్ చార్జీలను పెంచడం ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా నడిచే కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ గురుకులాలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు అమలు అవుతాయని అన్నారు.

అంతకు ముందు కార్యక్రమంలో గురుకులంలో 10వ తరగతి చదువుతున్న గిరీష్ అనే విద్యార్థి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పిల్లల ఆరోగ్య చెక్ అప్, పౌష్టికాహారం అందేది కాదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పిల్లలకు మంచి ఆహారం అందుతుందని రెగ్యులర్ గా హెల్త్ చెకప్ జరుగుతున్నాయని అన్నారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం వల్ల విద్యార్థులకు చాలా మేలు జరుగుతుందని, ఇందుకు గాను ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు విద్యార్థి తెలిపారు.

గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదివే లోకేష్, జగదీష్ విద్యార్థుల తండ్రి నరేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం పిల్లలు చాలా ఆనందంగా ఉన్నారని, పాఠశాలలో డైట్ చార్జీలతో పాటు సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, తన ఇద్దరు పిల్లలు గతంలో చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. బోనకల్ మండలం లోని విద్యార్థుల పట్ల ప్రత్యేకంగా డిప్యూటీ ముఖ్యమంత్రి చల్లని చూపు ఉంటుందని అన్నారు.

గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివే గిరిష్ తల్లి మాట్లాడుతూ, గతంలో తన కుమారుడు ఇక్కడ చదివేందుకు నిరాకరించాడని, డార్మెంటరీ, ఫుడ్ బాగా ఉండేవి కాదని, ఇక్కడి ప్రిన్సిపల్ తన పిల్లలుగా భావించి బాగా శ్రద్ధ వహించారని,

ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పిల్లలకు సౌకర్యాలు బాగా ఉన్నాయని తెలిపారు. గురుకులాల్లో పదవ తరగతి తర్వాత ఇంటర్ విద్య మాత్రమే ఉంటుందని, డిప్లొమా వంటి కోర్సులు కూడా ఉండేలా చూడాలని ఆమె ఉప ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులలో కలిసి ఉప ముఖ్యమంత్రి భోజనం చేసారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహా రావు, ఆర్.సి.ఓ., ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## 10 సంవత్సరాల బాలుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న జీకే ఫౌండేషన్ ఆర్థిక సాయం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 14 :** జనసేనాని పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తి - జికె ఫౌండేషన్ స్థాపక విలువలతో 34వ వార్డు దక్షిణ నియోజకవర్గం లో నివసిస్తున్న కడితి మంగంధ వర్ధన్ అను 10 సంవత్సరాల బాలుడు క్యాన్సర్ వ్యాధితో పోరాడుతుండడంతో, వైద్య ఖర్చుల నిమిత్తం 2024 నవంబర్ నెల కి 1000 చొప్పున 11 వ నెలకి 11000 వేలు వారి కుటుంబానికి ఫౌండేషన్ చైర్మన్ మరియు సభ్యులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 33వ వార్డు అధ్యక్షులు ఆకుల రాజు , 34వ వార్డు అధ్యక్షులు నీలం రాజు మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో మెస్ చార్జీల పెంపు గొప్ప నిర్ణయం

**-మధిర తహసీల్దార్ రాంబాబు**



**సికె న్యూస్ ప్రతినిధి మధిర:**స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ వసతి గృహాల్లో మెస్ చార్జీలు పెంచి, ఏకీకృత కామన్ మెనూ తీసుకురావడానికి పురస్కరించుకొని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు సహ పంక్తి భోజనాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మధిర తహసీల్దార్ రాంబాబు గారు పాల్గొని నూతన మెనూ విధానాన్ని ఆవిష్కరించడం జరిగింది. కళాశాల ప్రధానాచార్యులు రాములు గారి అధ్యక్షతన జరిగిన సభలో మధిర తహసీల్దార్ రాంబాబు గారు మాట్లాడుతూ గురుకులాల్లో, వసతి గృహాల్లో మెస్ చార్జీలు పెంచడం మరియు ఏకీకృత కామన్ మెనూను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం పిల్లలు మరియు తల్లిదండ్రులు సంతోషించదగ్గ విషయంగా కొనియాడారు. అంతేగాక ఇదే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా క్రోడీకరించిన వసతిగృహాల నియమావళిని కూడా ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. తదనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మార్పు జరిగిన మెనూ గురించి మాట్లాడుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. అదే పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్ట్ గ్యాలరీని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు రమణ, ఉమా రావు అధ్యాపకులు , సత్యం, అయినాల సైదులు, బుచ్చయ్య, అంజయ్య, నాగేశ్వర రావు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహ విద్యార్థుల భోజన మెనూ నూతన పట్టికను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 14,**

తెలంగాణ వ్యాప్తంగా వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజన సదుపాయాన్ని అందించేలానే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వసతి గృహ విద్యార్థుల నూతన భోజన మెనూ పట్టిక ను భద్రాచలంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల లో సంబంధిత అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రుల నేతృత్వంలో ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు.

ఈ కార్యక్రమంలో సంబధిత విద్యాశాఖ అధికారులు, మండల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బలమైన ఆహారం తింటేనే పిల్లలు శారీరక, మానసికంగా ఎదుగుతారు..

### పోలీస్ కమీషనర్ సునీల్ దత్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్-14:**బలమైన ఆహారం తింటేనే పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదుగుతారని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అన్నారు. శనివారం ఖమ్మం అర్బన్ మండలం గొల్లగూడెం రోడ్ లోని తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ డైట్ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.

రెసిడెన్షియల్ పాఠశాలలో ఆహార పదార్థాలు, కూరగాయలు, పచ్చళ్ళు, సరుకులను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి పిల్లల సౌకర్యాలను అదే విధంగా విద్యా బోధన గురించి సిపి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, అనవసరమైన ఫోన్ కాల్స్, మెసేజ్ లింకులు ఓపెన్ చేయకూడదని, మన ఫోన్, బ్యాంక్ అకౌంట్ సైబర్ నేరుగాళ్ళకి చిక్కుతుందని దాని ద్వారా మన అకౌంట్ లో వచ్చే డబ్బులు పోతాయని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు నిరంతరం 24%ఇ%7 రోజులు మీ సేవలో ఉంటారని, ఎవరికైనా ఆపద కలిగితే డయల్ 100, సైబర్ నేరాలకు1930 కు ఫోన్ చేయాలని సిపి తెలిపారు.

మాదకద్రవాల వాడకం వలన జరిగి నష్టాలను గురించి వివరిస్తూ, భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి వెళ్లకూడదని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ మహిళా స్కూల్, కాలేజీ



రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ సీతామాలక్ష్మి, అర్బన్ సీఐ భాను ప్రకాష్, ఉపాధ్యాయులు, ఆర్ఐ వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో మరిన్ని పరిశోధనలు జరగాలి.






- వ్యవసాయ కళాశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 14,**రైతులకు వ్యవసాయ పరంగా అన్ని విధాల మేలు జరిగేలా వ్యవసాయ విద్యలో మరిన్ని పరిశోధనలు చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం అశ్వరావుపేట లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ కళాశాలలో సాగు చేస్తున్నటువంటి మియాజా కి మామిడి సాగును, ఇతర పంటల సాగును పరిశీలించారు. వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ హేమంత్ చేపట్టే సాగు మరియు వినూత్న ప్రయోగాలు గురించి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల కేవలం విద్యార్థులకు బోధన అందించడం మాత్రమే కాకుండా రైతులకు ఉపయోగపడేలా వినూత్న రీతిలో సాగు చేయు పంటలు మరియు రైతులకు ఆదాయం వచ్చే పంటల సాగు చేపట్టాలన్నారు. అశ్వరావుపేట లో ఆనాటి ముఖ్య మంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ఆలోచనలతో ఇక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందన్నారు. ఈ ఈ ప్రాంతంతో పాటు ఇక్కడ రైతాంగాన్ని వ్యవసాయ పరంగా మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఇక్కడ వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిందని, 35 ఏళ్ల ప్రస్థానంలో 2,500 మంది వ్యవసాయ విద్యార్థులు ఇక్కడ నుంచే తయారయ్యారని గుర్తు చేశారు. ఇక్కడ నుంచి బయటకు వెళ్తున్న విద్యార్థులు వ్యవసాయ పరమైన రంగాల్లో రైతులకు అవగాహన కల్పిస్తూ అండగా నిలవాలని సూచించారు. వ్యవసాయ కళాశాల నా చిరకాల కలల పంట అని ఇతర వ్యవసాయ కళాశాలలకు దీటుగా ఈ కళాశాలను తీర్చిదిద్దడమే తన చిరకాల వాంఛ అని అన్నారు. దీనికోసం కళాశాల పూర్తిస్థాయి అభివృద్ధి కోసం అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. పంటలకు వాల్యూయేటెడ్ రావాలంటే ప్రాసెసింగ్ ప్లాంట్లను ఎక్కువ సంఖ్యలో నెలకొల్పాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం పామాయిల్ మొక్కల నుంచి బై ప్రొడక్ట్స్ పరిశోధనలు విస్తృతంగా జరగాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో కలెక్టర్, ఎస్పీల కంటే పామాయిల్ రైతులు ఎక్కువ ఆదాయాన్ని రాబట్టే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వరి పంటలో నెంబర్ వన్ గా నిలుస్తోందని ప్రభుత్వం వరి రైతులను మరింతగా ప్రోత్సహిస్తూ ప్రస్తుతం బోనస్ ను సైతం అందిస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అశ్వరావుపేట కళాశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు పూర్తి బాధ్యత తనదేనని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు...

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ మాది ఒక రైతు కుటుంబం అని అన్నారు. 1989లో గొప్ప సంకల్పంతో ఈ వ్యవసాయ కళాశాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారం తో ఆనాడు ప్రారంభించి, ఎంతోమంది గొప్ప గొప్ప శాస్త్రవేత్తలను తయారు చేసిందన్నారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆ శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని నూతన పద్ధతుల ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచాలన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గం లో వ్యవసాయ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు కు మరియు ములకలపల్లి మండలంలో ఫ్యాక్టరీ స్థాపనకు కృషి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కోరారు. ఈ సందర్భంగా చెట్ల యొక్క ప్రాముఖ్యత తెలిపే పాటను పాడి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందించారు.

నిజమైన రాజు అంటే రైతేనని, సామ్రాజ్యం అంటే పంట అని అన్నారు.లి వ్యవసాయంలో సామ్రాజ్యం అంటే వరి పంట దేనని మేము నూతనంగా మునగ సామ్రాజ్యం నెలకొల్పటానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రస్తుతం వ్యవసాయం లో సాగు విస్తీర్ణం తగ్గుతుందని, భూమాత నుండి మనం పంటను తీసుకుంటున్నాం కానీ, కృత్రిమంగా ఉపయోగించు ఎరువులు, పురుగు మందులు వల్ల ప్రజల ఆరోగ్యానికి హాని మరియు భూసారం కూడా తగ్గుతుందని తెలిపారు. వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు సేంద్రీయ ఎరువులపై దృష్టి పెట్టి వ్యవసాయ రంగా అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.

ఐ టి టి ఏ పి ఓ రాహుల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం తగ్గుతుందన్నారు. వ్యవసాయ రంగం మీదనే మానవ మనుగడ ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి ఒక్క ఊరులో మిల్లెట్స్ ద్వారా తయారు చేసే ఆహారానికి ప్రస్తుతం ప్రజలు ఇష్టపడుతున్నారు. అశ్వరావుపేట అనేది ఆయిల్ ఫామ్ కి కేంద్రంగా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో వినూత్నమైన ప్రయోగాల ద్వారానూతన వంగడాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు వ్యవసాయ కళాశాల ద్వారా కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి గోపి, డాక్టర్ రాజిరెడ్డి హార్టికల్చర్ వైస్ ఛాన్సలర్, పాల్వంచ డిఎస్పి సతీష్ బాబు వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థులు, వ్యవసాయ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు .....







- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి
- 40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఇందిరమ్మ ప్రభుత్వం
- 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం
- తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 14:** పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

శనివారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం, మహ్మదాపురం లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, అధికారులు బ్యాండ్ వాయిస్తూ, పూలతో ఘనంగా స్వాగతం పలికారు.

ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను మంత్రి ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోని పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వానికి అదనంగా సుమారు 500 కోట్ల భారం పడుతున్నప్పటికి, దీనిని భారంగా కాక, బాధ్యతగా చేశామని తెలిపారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నామన్నారు.

గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం పేదవారి పిల్లలను పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు నలభై శాతం కాస్మొటిక్ చార్జీలు 250 శాతానికి పెంచామని అన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు, అన్ని సదుపాయాలు ఇంటర్నేషనల్ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు.52 నుంచి 54 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు ఈ సంవత్సరం బడ్జెట్ లోనే నిధులు కేటాయించుకున్నామని, త్వరలోనే నిర్మాణాలు చేపడతామని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో కొన్ని చేసాం, ఇంకా కొన్ని చేయాల్సి ఉందని, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల ఇబ్బందులు కలిగాయని, అన్ని చక్కదిద్దుకొని, ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తామన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళల ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యం కి పెద్దపీట వేశామని మంత్రి తెలిపారు. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదవారికి 10 లక్షల ఉచిత వైద్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న గత ప్రభుత్వం వదిలేసిన ప్రాజెక్టు లను పూర్తి చేస్తున్నామని అన్నారు.

ఖర్చు పెట్టె ప్రతి రూపాయి పేదవారికి చెందే విధంగా అధికారులు సహకరించాలని, పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు సద్వినియోగం చేయాలని మంత్రి అన్నారు.

విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, స్వంత పిల్లలా చూసుకోవాలని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపుతో పాటు, కిచెన్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టిందన్నారు. దశల వారిగా 3 నెలలు సిబ్బందికి కిచెన్, స్టోరేజ్ నిర్వహణపై శిక్షణ ఇస్తామన్నారు. తల్లిదండ్రులు సంతృప్తి గా వుండేలా, పిల్లలు బాగుగా వుండేలా కృషి చేస్తామని అదనపు కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పిల్లలతో కలిసి భోజనం చేశారు.

అంతకుముందు మంత్రి, పాఠశాలలో సిద్ధం చేసిన వంటలను పరిశీలించారు. స్టోర్ రూమ్ పరిశీలించారు. సామాగ్రి ఎన్ని రోజులకు వస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రుడ్లను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవన పనులను పరిశీలించారు. రూ. 5 కోట్లతో జి ప్లస్ 3 గా నిర్మిస్తున్న పాఠశాల కాంప్లెక్, ప్రిన్సిపాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ రూమ్ ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా, అగ్రిమెంట్ సమయంలోగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పాఠశాల కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేయాలని, సుందరీకరణ, జనరేటర్, ఆర్వో ప్లాంట్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, సిఇ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇఇ తానాజీ, తహసీల్దార్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.














# జి వి ఆర్ సి హెచ్ పి, ఏరియా వర్క్ షాప్ లలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 14,**
సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలోని ఉదయం జే.వి.ఆర్ సి.హెచ్.పి లోని ఉద్యోగులకు మరియు సాయంత్రం ఏరియా వర్క్ షాప్ నందు జిఎం ఆఫీస్ ఉద్యోగులకు, ఆర్.సి.హెచ్.పి ఉద్యోగులకు అలాగే ఏరియా వర్క్ షాప్ లోని ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ను నిర్వహించారు.


ఈ సందర్భంగా ఏరియా ఇంజనీర్ కే. సూర్య నారాయణ రాజు మాట్లాడుతూ తేదీ.10.12.2024 నుండి 14.12.2024 వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం మన కొత్తగూడెం ఏరియా నందు జరుపు కుంటున్నట్లుగా అందులో భాగంగా శనివారం జే.వి. ఆర్.సి. హెచ్.పి ఉద్యోగులకు సాయంత్రం ఏరియా వర్క్ షాప్ నందు జిఎం ఆఫీస్ ఉద్యోగులకు, ఆర్.సి.హెచ్.పి ఉద్యోగులకు అలాగే ఏరియా వర్క్ షాప్ లోని ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, బొగ్గు వినియోగత పెరిగినందు వలన నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును రవాణా చేసి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో అధిగమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని మన సంస్థ, మన గని మన బాధ్యతల ను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని, నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతల ను పెంచుదాం మరియు సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేశారు.

అనంతరం డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశము ను అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, ఏరియా ఇంజనీర్ కే.సూర్య నారాయణ రాజు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం (ఈ%డ%ఎం) కే సోమశేఖర్ రావు, సీనియర్ పిఓ ఎం.మురళి, ఎస్ఈ (ఈ%డ%ఎం) కరిముల్లా, ఎస్ఈ (ఐఈడి) కే.ఆర్ నాగభూషణం, ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్ లు బి.శంకర్, అనిల్ ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు మరియు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువతలో పోటీతత్వం పెంపొందించాలి

వీ క్విజ్ విజేతలకు బహుమతులు




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 14 :** యువతలో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు పేర్కొన్నారు. విశాఖ పుస్తక మహోత్సవంలో భాగంగా శనివారం నాడు టర్నర్స్ చౌల్ట్రీ లో విశాలాంధ్ర బుక్ హౌస్, వీ డెంటల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో " వీ క్విజ్ " పేరుతో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో భారత రాజ్యాంగం ప్రధాన అంశంగా ఈ పోటీలు జరిగాయి. నగరంలోని వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు ఏడు గ్రూపులుగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఏ.వి.ఎన్. కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రాజెక్ట్ ఆఫీసర్, జువాలజీ హెచ్.ఓ.డి. డాక్టర్ ఎ. అర్చన క్విజ్ నిర్వహణలో అత్యంత ఉత్కంఠ భరితంగా సాగింది. కె. ప్రసన్నకుమార్ రూపొందించిన ప్రశ్నావళి పోటీదారుల్లో ఉత్సాహాన్ని నింపింది. వీ డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ కె.ఎం.కె. రమేష్ విజేతల వివరాలు ప్రకటించారు. డాక్టర్ వి. ఎస్. కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ప్రథమ స్థానం, విశాఖ ఉమెన్స్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థినిలు ద్వితీయ స్థానం,మిస్సెస్ ఎ.వి.ఎన్. కాలేజీ విద్యార్థులు తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు అతిథులు బహుమతులు బహుమతులు. సర్టిఫికెట్లు అందజేశారు. నెలరోజుల పాటు విశాఖ పుస్తక మహోత్సవాన్ని నిర్వహించడంతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కృషి చేసిన విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ పి.ఏ. రాజు ను ఈ సందర్భంగా అతిథులు ఘనంగా సత్కరించారు.

# బీసీ హాస్టల్లో కామన్ డైట్ మెనూ ప్రారంభం




**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 14,**అశ్వాపురం,: అశ్వాపురం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ వసతి గృహంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టినటువంటి కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని శనివారం ఎం పి ఓ. జి ముత్యాలరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ టీవీ నరసింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు

# చెరకు టన్ను కు రూ 1000 బోనస్ అందించాలి

- యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలి
- కేంద్ర ప్రభుత్వం చెరకు ధర నిర్ణయం పాత షుగర్ రికవరీ విధానం ఆధారంగా చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి చెరకు రైతు సంఘం వినతి



**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం :-** రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్నుకు బోనస్ రూ.1000 అందించాలని శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ చెరకు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు.. తెలంగాణ రాష్ట్రంలో చెరకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో 2014లో 1.5 లక్షల ఎకరాల విస్తీర్ణం నుంచి 30 వేల ఎకరాల విస్తీర్ణం కి తగ్గిపోయిందన్నారు, 2014 లో 11 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్ లో ఉంటే నేడు 7 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్ లో ఉండి నెల రోజులు కూడా క్రషింగ్ చేసే పరిస్థితి లేదు అన్నారు, 2023-24 క్రషింగ్ సీజన్లో తెలంగాణ రాష్ట్రం లో 17,24,190 టన్నుల చెరకు 7 ఫ్యాక్టరీల్లో క్రషింగ్ అయిందని టన్ను కు రూ1000 బోనస్ ప్రకటించి రైతులకు అందించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు లోపు ఇస్తే సరిపోతుంది అన్ని. తెలంగాణ లో చెరకు సాగు ద్వారా చెరకు ఉప ఉత్పత్తులు వలన రాష్ట్ర ప్రభుత్వం కు 1,000 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని వివరించారు. అందులో 20 శాతం చెరకు రైతులకు ప్రోత్సాహం కింద తిరిగి బోనస్ రూప లో చెల్లించాలని అన్నారు. చెరకు సాగుకు అవసరమైన యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం చెరకు ధరకు షుగర్ రికవరీ 8.5 నుంచి 10.25 పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాల చెరకు రైతులకు తీరని ఆర్థిక నష్టం వాటిల్లిందని అన్నారు. 8.5 రికవరీ పద్ధతిలో ధర నిర్ణయం చేయాలని అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేసి దక్షిణాది రాష్ట్రాల ప్రభుత్వాలు సహకారంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత చెరకు పరిశ్రమలు మూతపడ్డకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు . మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చెరకు పంట సాగు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ శాఖ పరిధిలో ఉందని త్వరలోనే రాష్ట్రం ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాతా భాస్కరరావు, చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రచ్చా నరసింహారావు, యనమద్ది లెనిన్, పొన్నగాని భాస్కర్ మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో నూతనంగా అయ్యప్ప స్టీల్ ట్రేడర్స్ ప్రారంభోత్సవం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 14.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఆరూరు చౌరస్తా దగ్గరలో స్టీల్ ట్రేడర్స్ హెూల్సేల్ రిటైల్ షాపు ప్రారంభోత్సవం ప్రోప్రైటర్ ఓనర్ రేగు శ్రీను ప్రారంభించినారు.


ఆయన మీడియాతో మాట్లాడుతూ సరసరమైన ధరలకు అధి తక్కువ ధరలకు గ్యారెంటీ గల వస్తువులు అమ్మబడునని ప్రతి ఒక్కరు ఇల్లు కట్టుకునేవారు కస్టమర్లు సంప్రదించగలరని. కోరినారు.

ముందుగా షాపులో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు.

వచ్చిన అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు.

మల్లె పెల్లి గ్రామస్తులు అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆంజనేయస్వామిని దర్శించుకున్న ద్రోణంరాజు శ్రీవత్సవ



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 14 :** లక్ష్మీ టాకీస్ అంజయనేయ స్వామి ఆలయంలో ఎల్లా రాజు ఆధ్వర్యంలో నిరవహించిన అభయాంజనేయ అభిషేకం లో వైస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు ద్రోణంరాజు శ్రీవత్సవ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# ప్రభుత్వం పెంచిన కామన్ డైట్ చార్జీలతో పిల్లల విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- విద్యార్థినులు అవకాశాలను వినియోగించుకొని గొప్ప స్థాయికి ఎదగాలి..... జిల్లా కలెక్టర్
- ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 14:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కామన్ డైట్ చార్జీల వలన పిల్లల విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ఉన్న సదుపాయాలను వినియోగిస్తూ విద్యార్థినులు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాక్షించారు.

శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం తనికెళ్ల లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలను సందర్శించారు. కలెక్టర్ కు స్కాడ్స్ విద్యార్థులు స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెనూను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.

రెసిడెన్షియల్ కాలేజ్ తిరిగి వసతి గృహంలో ఉన్న స్టోర్ రూమ్, లైబ్రరీ, డార్మెటరీ, వంటగది, డైనింగ్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ముచ్చటించారు. కావలసిన వసతులు, సౌకర్యాల పై ఆరాతీసారు.

అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థినులకు, వారి తల్లిదండ్రులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వసతి గృహంలో పెంచిన కామన్ డైట్ చార్జ్ వలన విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం మనకు అందుతున్న అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ బాలికలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధన కోసం ప్రణాళికా బద్ధంగా శ్రమించాలని, మనం ఎటువంటి పరిస్థితుల నుంచి వచ్చిన ఉన్న సదుపాయాలు, విద్యను వినియోగించి గొప్ప విజయాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు.బాలికలు చిన్న లక్ష్యాలు కాకుండా పెద్ద కలలు కనాలని, విద్యార్థినులకు కెరియర్ గైడెన్స్ ఇచ్చేందుకు అవసరమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. జీవితంలో మనం గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత సమాజంలో నలుగురికి సహాయం అందించి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని అన్నారు.

మన స్నేహితులలో ఎవరైనా ఇబ్బందికర పరిస్తితిలో ఉంటే సహాయం అందించాలని, ఇతరులతో కలిసి ఎదిగే ఆలోచన పెట్టుకోవాలని అన్నారు. ప్రతిరోజు మనకు అనేక ఆటంకాలు వస్తాయని, వాటిని ఎలా దాటుతామనే అంశంలో విజేత ఉంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. శ్రీవాణి, వైస్ ప్రిన్సిపాల్ యం.నవ్య, ఐక్యూఏసి కో-అడినేటర్ కె.పి. ఐశ్వర్య, సిజిసి కో-అడినేటర్ బి. రాజేశ్వరి, కె. చంద్రయ్య, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి కి 1,00,000/-లు విరాళం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 14 :** శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో తేది.02-12-2024న ప్రారంభమైన మార్గశిరమాసోత్సవములు సందర్భంగా నేడు అనగా తేది. 14-12-2024న శ్రీ చక్రనవావరణార్చన, లక్ష్మీహెూమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహావిద్యాపారాయణ, పూర్ణాహుతి నిర్వహించుట జరిగినది. శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారికి మార్గశిర పంచామృతాభిషేకం:- శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసం ప్రతి రోజు నిర్వహించు పంచామృతాభిషేకం పూజలో బాగంగా ఈ రోజు అనగా తేది.14-12-2024న 11 మంది ఉభయదాతలు పాల్గోన్నారు.

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారికి సహస్ర తులసి పూజ:-శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ప్రతి శనివారం నిర్వహించు సహస్ర తులసి పూజ నేడు అనగా తేది.14-12-2024న ఉదయం 8.00 గం..ల నుండి 9.00 గం..ల వరకు నిర్వహించుట జరిగినది. ఈ పూజలో ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమములో కె. శోభారాణి, కార్యనిర్వహణాదికారిణి మరియు ఆలయ సహాయ కార్యనిర్వహణాదికారి కె. తిరుమలేశ్వర రావు పాల్గొన్నారు.

భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ సౌకర్యం:- మార్గశిరమాసోత్సవముల సందర్భముగా శ్రీ అమ్మవారిని దర్శించుకొను భక్తుల రద్దీ దృష్ట్యా తేది.02-12-2024 నుండి తేది.30-12-2024 వరకు భక్తుల సౌకర్యార్ధము ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో నేడు అనగా తేది. 14-12-2024న 2500 మంది భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ చేయుట జరిగినది. శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి అన్నదానంనకు విరాళం శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు శాశ్వత అన్నప్రసాద వితరణకుగాను విశాఖపట్నం అల్లిపురం వాస్తవ్యులైన కె. దుర్గ రూ. 1,00,000/-లు విరాళం చెక్కు రూపంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర రావునకు అందజేయుట జరిగినది. వీరికి శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం ప్రసాదం అందజేయుట జరిగినది.


మార్గశిర మాస ఉత్సవములు పూజ టిక్కెట్ల బుకింగ్:-
శ్రీ క్రోధినామ సంవత్సర మార్గశిర మాస ఉత్సవములు తేది 02-12-2024 నుండి 30-12-2024 వరకు ఈ దేవస్థానంలో నిర్వహించు మార్గశిర ప్రత్యేక పూజలు 1) మార్గశిర పంచామృతాభిషేకం రూ :7,500/- (లక్ష్మీవారం) 2) మార్గశిర పంచామృతాభిషేకం రూ:2,500/-(లక్ష్మీవారంల మినహా మిగిలిన రోజులు) 3) మార్గశిర క్షీరాభిషేకం :1,116/-(ప్రతి శుక్రవారం)

పై పూజలను ముందస్తుగా బుక్ చేసుకొనదలచిన భక్తులు ఆన్ లైన్ ద్వారా %ఒఒఒ.ఖజ్ఞాఎజూశ్రీవం.ఖజూ.స్త్రశీజ. ఱఅ% నందు బుక్ చేసుకొనగలరు (లేదా)
యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా, మెయిన్ రోడ్, విశాఖపట్నం.
అకౌంట్ నెంబర్ : 0608 100 11006691 %×ఖీూజ ఎశీంవ ఖదీ×చీ%080608లో చెల్లించ వచ్చును.
ఆన్ లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసిన వారు మీ యొక్క ట్రాన్సేక్షన్ వివరాలు పూజ జరిపించవలసిన వారి పేరు గోత్ర నామాలు పూర్తి చిరునామా %×ణ వఅంశీఞ-వశీఝఖఝఝఎస్త్రశీజ.ఱఅ% ద్వారా పంపవచ్చును. టికెట్లు పొందవలసిన వారికి దేవాలయ కౌంటర్ల నందు కూడా టికెట్లు ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు అందుబాటులో ఉండునని తెలియజేయడమైనది. ఏ విధమైన దేవస్థానం సిబ్బంది లేదా ప్రైవేట్ వ్యక్తుల యొక్క వ్యక్తిగత ఖాతాలకు లేదా ఫోన్ పే మొదలగు ఖాతాలకు టిక్కెట్ల కొనుగోలు విషయమై నగదును బదిలీ చేయరాదని తెలియజేయడమైనది.

# మృతుల కుటుంబాలను పరామర్శ

- నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్

**సికె న్యూస్ ప్రతినిధి:**రాఘునాధపాలెం మండలంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిధిలో చిమ్మపూడి గ్రామ అధ్యక్షులు జోనబోయిన పాపయ్య కుమారుడు జోనబోయిన వెంకటేష్ ప్రేమ విఫలం చెంది ఆత్యహత్య చేసుకోవడంతో మృతిని నివాసానికి చేరుకొని వారి కుటుంబాన్ని ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వెంకటేష్ మృతి తీవ్ర దిగ్రాంతికి గురి చేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. నేటి యువత ఓటమికి కుంగిగిపోవద్ధని గుండె ధైర్యంతో ముందుకు పోవాలని సూచించారు.తల్లి దండ్రులకు మీ మీదే ఎన్నో ఆశలు పెట్టుకొని జీవిస్తూ ఉంటారని వారి కడుపుకోతకు కారణం కాకూడదని తెలియజేశారు. వెంకటేష్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని వెంకటేష్ మృతి గ్రామంలో పార్టీకి తీరని లోటని తెలిపారు.అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అదేవిధంగా కోటపాడు గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న భూపతిరావ్




కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. పార్టీ తరపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# తెలుగుదేశం (%ఙఞూ%)పార్టీ కార్యాలయంలోఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం వేడుకలు




**సికె న్యూస్ ప్రతినిధి, ఖమ్మం డిసెంబర్ 14:-** స్థానిక ఖమ్మం తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో ఈరోజు ఉదయం కేతినేని హరిష్ చంద్ర ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్లమెంట్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో శనివారం నాడు

శతజయంతి తెలుగుజాతి గుండెచప్పుడు శ్రీ నందమూరి తారక రామారావు సినీ వారసత్వానికి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విశ్వ విఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డా. శ్రీ నందమూరి తారక రామారావు అపూర్వ సినీ ప్రయాణాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం వేడుకలు తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పులిపాటి ప్రసాద్ విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు తదనంతరము కేకును కట్ చేసి సీనియర్ టి.డి.పి నాయకులు కార్యకర్తలకు ఈసందర్భంగా సన్మానించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీ రామారావు చేసిన సేవలను గుర్తుతెచ్చుకొని అభినందించినారు రెండు రూపాయల కిలోబియ్యం పథకాన్ని ఆరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టిన మొట్టమొదటి ఘనత ఎన్టీ రామారావుకి దక్కుతుందని అన్నారు. ఈ పథకాన్ని ఇప్పటికీ ఏ ప్రభుత్వం వచ్చినా దాన్ని కొనసాగింపు చేస్తున్నారని ఏ ప్రభుత్వమువచ్చిన తీయటానికి సహశించ టం లేదు అని అన్నారు. ఆరోజు ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుఅని పేద ప్రజలకు సేవ చేయడానికి నేను రాజకీయాలకు వచ్చానని ఆరోజు ఎన్టీరామారావు అన్న మాటలను ఈరోజు నేతలు గుర్తు తెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో మందడపు సుధాకర్, హనుమంతు రెడ్డి,కుతుంబక కృష్ణ ప్రసాద్, జహీరా బేగం, నాగండ్ల లక్ష్మణ్, నారాయణ రావు, పృధ్వి, జయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ..

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు %మీాజ%, ఖమ్మం జిల్లా %దీ=ూ% పార్టీ అధ్యక్షులు శ్రీ తాతా మధుసూదన్ వారి సిఫార్సుతో మంజూరైన ( 24,16,500 రూపాయల) 88 సీఎం సహాయ నిధి చెక్కులను నిరుపేదలైన వివిధ లబ్ధిదారులకు అందజేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ %మీాూ% సండ్ర వెంకట వీరయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మరియు ఇతర ముఖ్య నాయకులు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యాల పాలైన నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా కొంతైనా ఆర్థిక వెసులుబాటు కలిగించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాడు లక్షలాది రూపాయల చెక్కులను విడుదల చేశారు..

గత ప్రభుత్వం విడుదల చేసిన సీఎం సహాయ నిధి చెక్కులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందించడం లేదు.. సీఎం సహాయ నిధి చెక్కుల నిధులు పెంచాలని శాసనమండలి సభ్యుడిగా పోరాటం చేస్తా అని తెలిపారు. అనారోగ్యాల పాలై ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు కొంతైనా సహాయంగా మారుతుందని సీఎం సహాయ నిధికి అర్జీ చేసుకున్న నిరుపేదలకు రేవంత్ రెడ్డి సర్కారు మొండి చేయి చూపిస్తుంది..

ఎంత ఖర్చు చేసిన కేవలం 60 వేలకు మించి సీఎం సహాయ నీది చెక్కులను ఈ ప్రభుత్వం మంజూరు చేయడం లేదు. గతంలో పెద్ద మనసుతో కేసీఆర్ సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి చెక్కుల ద్వారా తెలంగాణలోని వేలాది నిరుపేదలకు అండగా నిలిచారు.

గత ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలకు 5 లక్షల రూపాయల చెక్కును కూడా అందించా..

నేడు 3 లక్షల పైచిలుకు వైద్య ఖర్చులైన 60 వేల రూపాయలు లోపే సీఎం సహా నీది చెక్కులు వస్తున్నాయి.. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాలవల్ల అనారోగ్యాల పాలై వైద్య సేవలు పొందిన నిరుపేదలకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వేదికగా సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసేందుకు తన కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.



సీఎం సహా నీది చెక్కులను విధిగా అందించే ప్రయత్నం చేస్తున్న %మీాజ%, ఖమ్మం జిల్లా %దీ=ూ% పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ కి ప్రత్యేక అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధిగా %మీాజ% తాతా మధుసూదన్ నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లడంలో ప్రభుత్వం ఆజాగ్రత్త వహిస్తున్న విషయాల్లో యంత్రాంగాన్ని ప్రశ్నించడంలో తన ప్రత్యేక పాత్రను పోషిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రశంసించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా జిల్లా పార్టీ కార్యాలయంలో నిరుపేదలకు ఎంతో ఉపయోగంగా సీఎం సహాయ నిధి చెక్కులను విధిగా అందించ ప్రయత్నాన్ని నిర్వహించడం హర్షనీయమన్నారు. పేదలు ఎంతో కష్టాల్లో ఉండి వైద్య సేవల కోసం అప్పులు చేసి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ.. వారికి ఎంతో కొంత మేలుగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం కూడా ఈ విషయంపై మరింత పెద్ద మనసు చేసుకొని కొంతమేరకు పర్సంటేజ్ పెంచాల్సిన అవసరం ఉందని, గత ప్రభుత్వ హయంలో అర్హులకు లక్షలాది రూపాయలు కూడా అందించామని గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సీఎం సహాయ నిధి చెక్కుల సహాయం కోసం వస్తున్న ప్రతి ఒక్కరికి ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో సహాయ సహకారాలు అందిస్తున్న %మీాజ% తాతా మధుసూదన్ కి, వారి సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, ఉన్నం బ్రహ్మయ్య, పెంట్యాల పుల్లయ్య, వాచేపల్లి లక్ష్మారెడ్డి, భాషబోయిన వీరన్న, ముత్యాల వెంకట అప్పారావు, యువజన విభాగం నగర ఉపాధ్యక్షులు బలుసు మురళీకృష్ణ, నాయకులు దేరంగుల బ్రహ్మం, బోడపోతుల బాబు, దొడ్డపనేని రామారావు, చామకూరి రాజు, సద్దాం షేక్, కోడిరెక్క ఉమాశంకర్, మద్దెల విజయ్, మంకెన రమేష్, అక్కినపల్లి వెంకన్న, పేరం వెంకటేశ్వర్లు, కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 14.** గత కొద్ది రోజుల క్రితం భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ పట్టణంలో 8 వ వార్డు రాంనగర్ కాలనీలో పర్యటనలో భాగంగా స్థానికులు నీటి సమస్య ఉంది అని 30 సంవత్సరాల క్రితం వేసిన నీటి పైపులు ఉన్నాయి. గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. పైపు లోపల ఫ్లోరిన్ రావడం బోర్ నీరు త్రాగి మేము మా పిల్లలు అనారోగ్య బారిన పడటం చేసిన కష్టం మొత్తం హాస్పిటల్ కె సరిపోతుంది.అని ఎమ్మెల్యే కి చెప్పటం జరిగింది.వెంటనే అధికారులకి చెప్పి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ రోజు పని ప్రారంభించడం జరిగింది. చెప్పిన వెంటనే స్పందించి మా కాలనీకి కొత్త పైప్ లైన్ ఏపిస్తున్న ఎమ్మెల్యే గారికి కాలనీవాసులు కృతజ్ఞతలు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు లక్ష్మీనరసింహ బత్తిని సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ వలిగొండ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య,%ూజు% మహేష్, తమ్మల కృష్ణ,మైసోళ్ళ సత్యనారాయణ,వేణు శ్రీకాంత్, ఎండీ ఆజామ్, మహేష్,గణేష్,సాయి,స్వామి కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిగూడెం గ్రామంలో వాలీబాల్ టోర్నీ



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 14,** కరకగూడెం: నూతన సంవత్సర, సంక్రాంతి పండగ పురస్కరించుకొని తాటి గూడెం గ్రామంలో వాలీబాల్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు ఆదివాసి యువసేన అసోసియేషన్ సభ్యులు తెలిపారు జనవరి 12,13,14 తేదీలలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాల స్థాయి వాలీబాల్ క్రీడలు తాటి గూడెం గ్రామంలో నిర్వహిస్తున్నామని ఈ క్రీడల కరపత్రాన్ని మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారి రవీందర్ రెడ్డి, ఏడుళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు, అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి లు ఆవిష్కరించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలను విజయవంతం చేయాలని, క్రీడలతోపాటు చదువులలో ఉన్నత స్థానాల్లో రాణించాలని ఏజెన్సీ ప్రాంతంలో క్రీడల పట్ల మక్కువ ఎక్కువగా ఉందని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తర్ఫీదు పొంది మన ప్రాంతం యొక్క పేరు ప్రఖ్యాతలు గడించేలా క్రీడాకారులు రాణించాలని ఈ క్రీడలను విజయవంతం చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొగ్గలి కృష్ణయ్య,, పోలేబోయిన రామారావు, కొమరం కాంతారావు, పోలెబోయిన సత్యనారాయణ, పోలేబోయిన సుధాకర్, చంద శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు

## జనరిక్ ఔషధాల ప్రోత్సాహకానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?

- బ్రాండెడ్ మందుల ధరలను ఏ మేరకు నియంత్రించగలుగుతున్నారు..?
- సామాన్యులకు ఎలా లబ్ధి చేకూరుస్తున్నారు..?
- పార్లమెంట్ లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిది,ఖమ్మం:** సామాన్య ప్రజానీకానికి వ్యయభారం తగ్గించేలా.. జనరిక్ ఔషధాల విక్రయాల పెంపునకు, వినియోగానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహకం అందిస్తుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన బ్రాండెడ్ మందుల ధరలను నియంత్రించడంలో ఏ మేరకు సఫలీకృతులవుతున్నారని అడిగారు. దీనికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం శాఖల సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందరికీ అందుబాటు ధరల్లో ఉంచాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజన (%ూవీదీఙీ%)ని ప్రారంభించినట్లు తెలిపారు. బ్రాండెడ్ ఔషధాల కంటే 50%-80% తక్కువ ధరలకు మందులను అందించడానికి దేశవ్యాప్తంగా ఈ ఏడాది నవంబర్ 30 నాటికి 14,320 జన్ ఔషధి కేంద్రాల(%జీూఖ%)ను అందుబాటులోకి తెచ్చామని అన్నారు.

2,047 రకాల మందులు..10 లక్షల మంది వినియోగదారులు ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజన (%ూవీదీఙీ%)కింద 2,047 రకాల మందులు, 300 సర్జికల్స్ పరికరాలు కార్డియోవాస్కులర్, యాంటీ క్యాన్సర్, యాంటీ డయాబెటిక్స్..ఇలా అనేక రకాలు అందుబాటులో ఉన్నాయని కేంద్ర సహాయ మంత్రి అనుప్రియా పటేల్ ఖమ్మం ఎంపీకి తెలిపారు. రోజువారీగా 10-12 లక్షల మంది వినియోగదారులు మందులను కొనుగోలు చేస్తారని, గత పదేళ్లలో రూ.6,462 కోట్లు ఆర్జించినట్లు చెప్పారు. నేషనల్ హెల్త్ అథారిటీ, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి - జన్ ఆరోగ్య యోజన (%ూదీ%ావీ-జీూ%) ప్రకారం ఇది ప్రభుత్వ ప్రధాన పథకమని వివరించారు. 36 కోట్ల మందికి మేలు జరిగేలా ఆయుష్మాన్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. ట్రేడ్ మార్జిన్ రేషనలైజేషన్ కింద ఎంపిక చేసిన 42 యాంటీ-కేన్సర్ ఔషధాలకు సంబంధించి..500 బ్రాండ్ల కంటే ఎక్కువ ఔషధాల ధరలు సగటున 50 శాతం తగ్గినట్లు తెలిపారు. తద్వారా ఏటా రోగులకు రూ.984 కోట్లు ఆదా అవుతున్నట్లు వివరించారు.

# పాలేరు ప్రతిపాదిత రైల్వే లైన్ సమస్య తీవ్రం..

- ఢిల్లీ లో గళం ఎత్తిన ఎంపీ రామ సహాయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీల బృందంతో కలిసి కేంద్ర రైల్వే మంత్రికి వినతి
- పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదించిన రెండు రైల్వే లైన్లను మార్చాల్సిందే..
- డోర్నకల్ నుంచి మిర్యాలగూడ (జాన్ పహాడ్), గద్వాల్ బీజీ రైల్వే లైన్ అలైన్‌మెంట్ పునఃపరిశీలించండి
- ప్రత్యామ్నాయంగా డోర్నకల్ - వెన్నారం, మన్నెగూడెం..మరిపెడ, మోతె మీదుగా తుది అలైన్‌మెంట్ మంజూరు చేయండి
- ప్రత్యామ్నాయ మార్పులు సూచించిన లోక్ సభ సభ్యులు రఘురాం రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదించిన కొత్త రైల్వే లైన్ల కారణంగా.. ఇక్కడి ప్రజలు, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుండడంతో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి స్పందించి.. ఈ అంశాన్ని ఢిల్లీ దాకా తీసుకెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీల బృందంతో కలిసి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే నెట్వర్క్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే.. పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదిత కొత్త రైల్వే లైన్లతో స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో.. రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుందని తెలిపారు. ఈ ప్రాంతలో చాలా మంది షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీలకు చెందిన వారున్నారని, వ్యవసాయ భూములపై ??ఆధారపడి జీవిస్తున్న వారి పరిస్థితి దెబ్బతింటుందని వివరించారు.

కేంద్ర రైల్వే మంత్రికి..ముఖ్యమంత్రితో కలిసి ఖమ్మం ఎంపీ వివరించిన ప్రధాన సమస్యలు..

పాలేరు నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని సారవంతమైన భూముల్లోంచి, స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) అతి ఖరీదైన స్థలాల్లోంచి వెళ్లేలా ప్రతిపాదించిన డోర్నకల్ - మిర్యాలగూడ, గద్వాల రైల్వే లైన్ తో ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని.. లైన్ ను కచ్చితంగా మార్చాల్సిందేనని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తెలిపారు. డోర్నకల్ నుంచి వయా పాపట్‌పల్లి - జాన్ పహాడ్ ( మిర్యాలగూడ), అలాగే డోర్నకల్-గద్వాల రైల్వే లైన్లు పూర్తిగా పాలేరు నియోజకవర్గ%శీ% మీదుగా వెళ్లనుండడంతో.. ఈ ప్రాంత వాసులకు తీరని నష్టం చేకూరుతుందని అన్నారు.

పాలేరు నియోజకవర్గంలో..భూ సేకరణతో రైతులకు తీవ్ర నష్టం..

ఖమ్మంలో అదనంగా.. మూడో రైల్వే లైన్ నిర్మాణం పూర్తి దశకు వచ్చిందని.. ఇక్కడికి ఆరు జాతీయ రహదారులతో అనుసంధానం ఉందని.. ఈ ప్రాంతంలో కొత్తగా రైల్వే లైన్ తో ప్రజలను తీవ్రంగా నష్టపరచడం కంటే.. ప్రత్యామ్నాయ మార్గం చూడటమే ఉత్తమమని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సూచించారు. స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(%ాఖణూ%) సుడా పరిధిలో.. రూ.కోటి నుంచి రూ. 4 కోట్ల వరకు భూముల ధరలు ఉన్నాయని.. ఈ ప్రాంత వాసులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు.

ప్రత్యామ్నాయంగా సూచిస్తున్న.. డోర్నకల్- వయా వెన్నారం, మన్నెగూడెం, మరిపెడ, మోతేలమీదుగా కొత్త లైన్ నిర్మించాలని సూచించారు.

మరిపెడ.. మోతే మీదుగా అయితే 19 కి. మీ. దూరం.. వ్యయభారం తగ్గుతాయి.. ఆయా ప్రాంతాలకు లబ్ధి చేకూరుతుంది..

డోర్నకల్- మిర్యాలగూడ(జాన్ పహాడ్) నూతన రైల్వే లైన్ ను పాలేరు నియోజకవర్గ%శీ% మీదుగా కాకుండా.. ప్రత్యామ్నాయ వెన్నారం..మన్నెగూడెం, మరిపెడ, మోతే మీదుగా నిర్మిస్తే.. మొత్తం 124 కిలోమీటర్ల నుంచి 19 కి. మీ. దూరం తగ్గుతుందని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కేంద్ర రైల్వేమంత్రికి వివరించారు. అలాగే.. భూ సేకరణ వ్యయం బాగా తగ్గి.. ఇటు లైన్ నిర్మాణ ఖర్చుకు సంబంధించి ప్రభుత్వానికి, రైల్వేకు రూ. కోట్లాది రూపాయలు ఆదా అవుతాయని తెలిపారు. మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలకు ఈ కొత్త రైల్వే లైన్ తో ఊతం ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు.

ఈ విషయం పున:పరిశీలించాలని..

పాలేరు నియోజకవర్గ రైతులు, ప్రజల మేలుకోరి ప్రతిపాదిత రైల్వే లైన్లను తాను సూచించిన ప్రత్యామ్నాయం చూడాలని విన్నవించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీలు.. మల్లు రవి, సురేష్ షెట్కర్, పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, గడ్డం వంశీ, కడియం కావ్య, కుందూరు రఘువీర్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజి మార్గమే రాజమార్గం: జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 14,**

శనివారం ఉదయం స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజిపడదగిన, మనోవర్తి , గృహింస , చెక్ బౌన్స్ , ప్రామిసరీ నోటు కేసులు ఇట్టి కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజి కుదుర్చుకున్నట్లైతే ఇరురవర్గాలు గెలిచినట్లే అవుతుంది. తద్వారా ఎంతో విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చునని, అంతేకాకుండా ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పిల్ అవకాశం ఉండదని. కక్షిదారులు గ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజి చేసుకున్న కేసులలో వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండదని. కోర్టు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందని , కక్షిదారులు పంతాలకు పోకుండ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాది పీ. బాలకృష్ణ ,జూనియర్ న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది ,బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తంజావూరు బృహదీశ్వరాలయాన్ని దర్శించుకున్న తుళ్లూరు బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్

**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** తమిళనాడులోని తంజావూరు లో గల ప్రాచీన బృహదీశ్వర ఆలయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులకు కొప్పుల చంద్రశేఖర్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో.. కొలువై ఉన్న బృహదీశ్వరుడు( శివుడు)కు ప్రత్యేక పూజలు చేశారు. ప్రపంచ వారసత్వ ప్రదేశంగా యునెస్కో గుర్తించిన.. ఈ దేవాలయాన్ని సందర్శించడం, స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆ



మహా శివుడిని కోరుకున్నట్లు వారు తెలిపారు.